# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 25 జూలై 2025 | ■ 14 పేజీలు




13

## శ్రావణం.. శుభకరం

- శివకేశవుల ఆరాధనకు పుణ్యప్రదాయిని
- నేటి నుంచి శ్రావణమాసం ప్రారంభం
- నెలంతా ఉపవాస దీక్షలు, వ్రతాలు, నోములు



- పోడు రైతులను ఇబ్బంది పెడితే.. సిరిచెల్మ లాంటి సంఘటనలు పునావృత మౌతాయి జాగ్రత్త..!
- దశబ్దాలా నుంచి ఆదివాసీలు సాగు చేసుకొంటున్న భూముల్లో ఇప్పుడు మొక్కలు నాటుతామంటే కుదరదు..
- పోడు భూముల్లో అటవీ శాఖ అధికారులు కాలు పెడితే రైతులు నాకే నేరుగా ఫోన్ చేయండి..
- నేనే స్వయంగా వచ్చి రైతులకు అండగా నిలుస్తా
- రైతులను వేధించడం అధికారులు పరిపాటైపోయింది..
- అటవీ అధికారుల తీరుతో ప్రభుత్వాని చెడ్డపేరు వస్తోంది
- అటవీ అధికారుల తీరుపై తీవ్రంగా స్పందించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

# కలెక్టర్ గారు అటవీ అధికారులకు నచ్చజెప్పండి!



12



■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

దశబ్దాల నుంచి అటవీ భూముల్లో సాగు చేసుకొంటున్న రైతులపై అటవీ అధికారుల వేధింపులు తీవ్రమయ్యాయి. రైతులు అగ్గయి లేవకముందే పరిస్థితిని చక్కదిద్దాలి.. కలెక్టర్ గారు.. అటవీ అధికారులకు మీరైనా నచ్చజెప్పండి.. పరిస్థితులు ఇలాగే కొనసాగితే సిరిచెల్మ లాంటి సంఘటనలు పునావృతమవుతాయి జాగ్రత్త అంటూ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అటవీ అధికారుల తీరును దుయ్యబట్టారు. గురువారం ఉట్నూర్‌లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అటవీ అధికారుల తీరు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దశబ్దాల నుంచి రైతులు సాగు చేసుకుంటున్న పోడు భూముల్లో మొక్కలు నాటే ప్రయత్నం చేయడం, రైతులను వేధించడం అటవీ అధికారులకు పరి పాటైపోయిందన్నారు. ట్రెంచులు తవ్వడంలాంటి పనులు చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. సాగు చేసుకొంటున్న భూముల్లో మొక్కలు నాటుతామంటే కుదరదు పోడు భూముల్లో అటవీ అధికారులు కాలు పెడితే రైతులు నేరుగా నాకే ఫోన్ చేయండి నేనే స్వయంగా వచ్చి అండగా ఉంటానని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ రైతులకు అభయమిచ్చారు.



## ఉప్పొంగిన వాగులు.. వంకలు..

- పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు
- పంట పొలాల్లోకి భారీగా వరద నీరు
- చింతలమానేపల్లిలో పర్యటించిన సబ్‌కలెక్టర్ శ్రద్ధాశుక్లా
- భారీ వర్షాల దృష్ట్యా పోలీసు యంత్రాంగం అప్రమత్తం



12

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టీ) మండలంలో రెండు మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షం పడుతున్నది. సిర్పూర్(టీ)-డోర్‌పల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలోని బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహిస్తుండడంతో డోర్‌పల్లి, కొమ్ముగూడ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. చీలపల్లి గ్రామానికి వెళ్లే దారిపై నుంచి వరద ప్రవహిస్తుండడంతో కొన్ని గంటల పాటు రాకపోకలు నిలిచాయి. బెజ్జూరు మండలంలో రైతులు, కూలీలు వర్షంలో తడుస్తూనే వ్యవసాయ పనులు చేపట్టారు. పొలాల్లో భారీగా వరద నిలిచింది.

## హైకోర్టు సీరియస్

- ఓసీసీ 'గుర్తింపు' ఎన్నికలపై
- కార్మికశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు
- 28న ఎన్నికల షెడ్యూల్‌తో హాజరు కావాలని ఆదేశం..
- లేనిపక్షంలో సమన్లు జారీ చేస్తామని హెచ్చరిక - 14లో



3

## గుండాల గ్రామం సమస్యలతో సహవాసం

- కాలమేదైనా కాలినడకే దిక్కు
- వ్యవసాయానికి ఏ మాత్రం అనువుగా ఉండని నేల.. అధిక దిగుబడులు..
- ఆ గ్రామంలోని నేలంతా రాతి మయం.
- ఆరు కిలోమీటర్లు దట్టమైన అటవీ ప్రాంతం గుండాలవస్తేత తప్ప వారి అసరాలు తీరవు
- పట్టించుకోని పాలకులు, అధికారులు

ఆ గ్రామం నేలంతా రాతి మయం.. వ్యవసాయానికి ఏ మాత్రం అనువుగా ఉండదు. అయినా ఎలాంటి రసాయనిక ఎరువులు వాడకుండా సేంద్రియపద్ధతుల్లో వ్యవసాయం చేస్తూ అధిక దిగుబడులు సాధిస్తూ వ్యవసాయంలో ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందింది. గ్రామంలోని బొజ్జు అనే యువకుడి ఆలోచనతో రాతినేలపై చెరువుమట్టి పోసి బహిరంగ మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలు పండిస్తున్న గ్రామమే తిర్యాణి మండలంలోని గుండాల. గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు లేక గ్రామస్థులు నానాతంటాలు పడుతున్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు





## వాస్తవాలను ప్రచురించాలి

- జిల్లాలో కొంత మంది జర్నలిస్టులు బెదిరింపులు, వసూళ్లకు పాల్పడుతున్నారు..
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

వివరాలు 2లో

# మెరుగైన వైద్య సేవల దిశగా చర్యలు

- ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రుల తనిఖీ
- పాఠశాలలో విద్యార్థులతో మాటామంతి..
- నాణ్యమైన విద్య, భోజనాలు కల్పించాలి
- సీజనల్ వ్యాధులు సోకకుండా చర్యలు చేపట్టాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్..



**కాసిపేట, జూలై 24 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వైద్య రంగాన్ని అభివృద్ధి చేస్తూ ఆసుపత్రులలో అవసరమైన అన్ని వసతులు కల్పించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున విష జ్వరాలు, అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులతో సీజనల్ వ్యాధులపై తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు, రోగులకు అందించే చికిత్స, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సదుపాయాలపై సమీక్షించారు.

**పాఠశాలల తనిఖీ..**

మండలంలోని ముత్యంపల్లి గ్రామపంచాయతీ ఆదర్శ పాఠశాలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, హాజరు పట్టికలను పరిశీలించారు. పాఠశాలలో వంటశాల అవసరం తెలుసుకొని మంజూరు చేయాలని తెలిపారు. 10వ తరగతి 2 బ్యాచ్ల విద్యార్థులకు స్వయంగా పాఠాలు నేర్పించి, విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో అందుతున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి మౌళిక సదుపాయాల వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలకు అవసరమున్న మూత్రశాలలను మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, భోజనశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని గుత్తేదారును ఆదేశించారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. దేవాపూర్లోని బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి భోజనశాలను పరిశీలించారు. పద్దతి ప్రకారంగా విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని ఆదేశించారు. ఆర్.ఓ. ప్లాంట్‌ను పరిశీలించిన ఆయన విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. మల్కపల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు, అధికారులకు పలు సూచనలు చేశారు. రేకులగూడ ఆశ్రమ పాఠశాల పరిసరాలను పరిశీలించారు. మురుగునీటి వ్యవస్థ, ఇంకుడు గుంత ఏర్పాటు అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా మంజూరు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. గ్రామంలోని తాగు నీటి బావిని పరిశీలించారు. బావికి అవసరమైన మరమ్మత్తులు చేపట్టి చుట్టూ ఫెన్సింగ్‌తో ఎవరు లోనికి రాకుండా పైన కప్పు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పురుషోత్తం నాయక్, ఆశ్రమ పాఠశాల ప్రత్యేక అధికారి నీరటి రాజేశ్వరి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్, మండల పంచాయతీ అధికారి సప్దర్ అలీ, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# అత్యవసర సమయాలలో తప్ప బయటికి రావొద్దు

- పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- 24/7 అందుబాటులో డిడిఆర్ఎఫ్ బృందం
- యువకులు జలపాతాల వద్దకు వెళ్లవద్దు
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




**ఆదిలాబాద్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర వాతావరణ శాఖ మూడు రోజుల పాటు భారీ వర్షాలు సూచించిన దృష్ట్యా జిల్లా ప్రజలకు ఎటువంటి ప్రమాదం తలెత్తకుండా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచనల మేరకు జిల్లా పోలీసు యంత్రాంగం, జిల్లా పోలీసు అధికారులు ఎల్ల వేళలా అప్రమత్తతతో విధులను నిర్వర్తిస్తుంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రత్యేక టెలి కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి జిల్లా పోలీసు అధికారులకు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు అత్యవసర సమయాలలో తప్ప బయటకి రాకూడదని సూచించారు. ఎటువంటి సమస్యలు ఉన్న అత్యవసర సమయంలో డయల్ 100కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని సూచించారు. నూతనంగా శిక్షణ తీసుకున్న డిడిఆర్ఎఫ్ బృందం జిల్లాలో 24 గంటలు అందుబాటులో ఉంటుందని, ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా కాపాడతారని తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని పోలీస్ స్టేషన్లలో అప్రమత్తతతో ఉంటుందని తెలిపారు. భారీ వర్షాలు పడి వరదలు సంభవించినప్పుడు కల్వర్టులు, బ్రిడ్జిలను దాటవద్దని అదే విధంగా యువకులు అత్యుత్సాహంతో ఉదృతంగా ప్రవహిస్తున్న జలపాతాలు, వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్ళవద్దన్నారు. జలాశయాలు, చెరువులు, వాగుల వద్ద మత్స్యకారులు, ప్రజలు చేపల వేటకు వెళ్లకుండా ఉండాలన్నారు. ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకలు దగ్గర నీటి ప్రవాహం స్థితిగతులపై ముందస్తు సమాచారం తెలుసుకొని ప్రత్యక్షంగా వెళ్లి పోలీస్ అధికారులు పర్యవేక్షించాలని తగు జాగ్రత్తలు తీసుకొని ప్రజల రాకపోకలను గమనించాలని సూచించారు. వాహనదారులు రోడ్లపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా వాహనాలు నడపాలని, నీటి ప్రవాహం, వర్షం వల్ల ఏర్పడిన గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉందని జాగ్రత్తగా వాహనాలని నడపాలని సూచించారు. ఇలాంటి ప్రదేశాలలో పోలీసు సిబ్బంది సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు.



## మీడియా వాస్తవాలను ప్రచురించాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, జూలై 24 (ప్రభాత సమాచారం)**

ప్రింట్, ఎలక్ట్రానిక్ పాత్రికేయులు రాజ్యాంగం కల్పించిన పత్రిక స్వేచ్ఛను సద్వినియోగ పరచుకుని ప్రజలకు ఉపయోగపడే విధంగా వాస్తవాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్యంలో పాత్రికేయ రంగానికి ప్రత్యేక స్థానం ఉందని, అభివృద్ధి, సంక్షేమం దిశగా ప్రభుత్వాలు చేపట్టే పథకాలు, కార్యక్రమాలను విస్తృత ప్రచారం చేయడం ద్వారా ప్రజలందరికీ తెలిపి పథకాల ఫలాలు పొందే విధంగా చేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ మారుమూల గ్రామాల నుండి అభివృద్ధి చెందిన పట్టణాల వరకు తమ పరిధిలో జరుగుతున్న అన్యాయాలను, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కరించడంలో పాత్రికేయులు తమ వంతు బాధ్యత నిర్వహిస్తారని తెలిపారు. మీడియా ద్వారా ప్రపంచానికి తెలియని ఎన్నో వాస్తవాలు బయటపడ్డాయని, ఎంతో మంది బాధితులకు అవసరమైన సహాయం, న్యాయం అందాయని తెలిపారు. కానీ, జిల్లాలో కొంతమంది పాత్రికేయులు అవాస్తవ వార్త కథనాలను ప్రచురిస్తూ వ్యాపార, వాణిజ్య సంస్థలలో, ప్రభుత్వ కార్యాలయాలలో, వ్యక్తిగత బెదిరింపులకు పాల్పడి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలియవచ్చిందని తెలిపారు. పాత్రికేయులు తాము ప్రచురించే విషయాలపై పూర్తి నిజనిర్ధారణ చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో కొంతమంది నకిలీ జర్నలిస్టుల కారణంగా అసలైన జర్నలిస్టులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అవాస్తవాలను ప్రచురిస్తూ, బెదిరింపులకు పాల్పడితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నదులు, వా టగుల పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రజలకు సూచించారు. ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు సంబంధిత శాఖల అధికారులు 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండి తక్షణ పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదం ఎదురైతే లేదా సాయం అవసరమైతే, జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 91005 77132ను వెంటనే సంప్రదించాలని ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



## విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించిన ఎల్‌డీఎం

**నిర్మల్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ రూరల్ మండలంలోని సిద్ధులకుంట జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం 10వ తరగతి విద్యార్థులకు బాలశక్తి కార్యక్రమంలో భాగంగా ఆర్థిక సాక్షరతపై అవగాహన కార్యక్రమాన్ని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్‌డీఎం) రామ్ గోపాల్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బ్యాంకింగ్ వ్యవస్థపై ప్రాథమిక సమాచారాన్ని అందించారు. ముఖ్యంగా సేవింగ్స్ ఖాతా, పాస్‌బుక్ ఫీచర్లు, ఐఎఫ్ఎస్‌సీ కోడ్, ఎంఐసిఆర్, కోడ్, బ్రాంచ్ కోడ్, సీఐఎఫ్ వంటి అంశాలను వివరించారు. పాస్‌బుక్‌లో కనిపించే ఖాతాదారుడి పేరు, ఖాతా సంఖ్య, ఈమెయిల్ ఐడీ, బ్రాంచ్ కోడ్, ఐఎఫ్ఎస్‌సీ నెంబర్, ఫిర్యాదుల కోసం సంప్రదించవలసిన నెంబర్లు, ప్రధాన కార్యాలయ చిరునామా మొదలైన విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే పాస్‌బుక్‌పై కనిపించే బార్‌కోడ్ గురించి, కరెన్సీ నోట్లపై ఉన్న భద్రతా లక్షణాలు, వాటి ప్రయోజనాల గురించి వివరించారు. కార్యక్రమంలో భాగంగా సైబర్ భద్రతపై వీడియోలు ప్రదర్శించి, నేటి డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ లావాదేవీల్లో పాటించవలసిన జాగ్రత్తల గురించి సూచనలు అందించారు. డబ్బును ఎలా వినియోగించాలి? అవసరాలు, కోరికల మధ్య తేడా ఏమిటి? అనే అంశాలపై చర్చించారు. కార్యక్రమం విద్యార్థుల్లో ఆర్థిక విషయాలపై ఆసక్తిని కలిగించడంతో పాటు భవిష్యత్తుకు ఉపయోగపడే జ్ఞానాన్ని అందించిందని ఎల్‌డీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# గుండాల గ్రామం.. సమస్యలతో సహవాసం

**పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు - రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు**



**తిర్యాణి, జూలై 24 (ప్రభాత సమాచారం)**

ఆ గ్రామం నేలంతా రాతి మయం.. వ్యవసాయానికి ఏ మాత్రం అనువుగా ఉండదు. అయినా ఎలాంటి రసాయనిక ఎరువులు వాడకుండా సేంద్రీయపద్ధతుల్లో వ్యవసాయం చేస్తూ అధిక దిగుబడులు సాధిస్తూ వ్యవసాయంలో ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందింది. గ్రామంలోని బొజ్జు అనే యువకుడి ఆలోచనతో రాతినేలపై చెరువుమట్టి పోసి బహిరంగ మార్కెట్‌లో డిమాండ్‌ఉన్న పంటలు పండిస్తున్న గ్రామమే తిర్యాణి మండలంలోని గుండాల. చుట్టూపచ్చని అడవితో ఎంతో ఆహ్లాదకర మైన వాతావరణం కలిగిన గ్రామంలో మౌలిక సదు పాయాలు లేక గ్రామస్థులు నానాతంటాలు పడు తున్నారు. గుండాల గ్రామపరిధిలో ఏడు గూడేలు ఉండగా వెయ్యికి పైగా జనాభా నివసిస్తున్నారు.

**కాలమేదైనా కాలినడకే దిక్కు..**

మండలంలోని గుండాల గ్రామస్థులకు కాలమే దైనా కాలినడకనే దిక్కు. ఆరుకిలోమీటర్లు దట్ట మైన అటవీ ప్రాంతం గుండాలవస్తే తప్పవాళ్ల కనీస అవసరాలు తీరవు. గ్రామ పరిధిలో ప్రజలు నిత్యావసర సరుకులు, అంగన్‌వాడీ సరుకులు, వైద్యం, ఉన్నత విద్య, పెన్షన్ వంటి అవసరాల కోసం కాలినడకన మూడు వాగులు దాటి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న రొంపల్లి గ్రామానికి చేరుకోవాలి. అక్కడినుంచి వాహనాల ద్వారా మండల కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుంది. ప్రతినెల రేషన్‌బియ్యం,ఇతర నిత్యావసర సరుకులు నెత్తిపై మోసుకుంటూ రావడం కష్టతరంగా ఉందని వారు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ పరిధిలో ఉన్న రెండుగిరిజన ప్రాథమిక పాఠశాలల్లో మూడో తరగతివరకు మాత్రమే తరగతులను నిర్వహిస్తున్నారు. అనంతరం వసతిగృహా లకు వెళ్లలేక చిన్నారులు మూడోతరగతిలోనే చదువు మానేస్తూ మేకలకాపరులుగా వ్యవసాయ కూలీలుగా మారుతున్నారు. సమస్యల పరిష్కారంకోసం అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నోసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అప్రోచ్ రోడ్డు గుంతల మయం

**ఆసిఫాబాద్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

వర్షాకాలంలో తలెత్తే సమస్యలపై అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం నుంచి నాలుగు వరుసల ప్రధాన రహదారికి ఉన్న అప్రోచ్ రోడ్డు పూర్తిగా గుంతలమయమైంది. ముఖ్యంగా గుండి గ్రామం నాలుగు వరుసల ప్రధాన రహదారికి కనెక్టివిటీ రోడ్ కావడంతో రాకపోకలు సాగించే వాహనాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ఈ రోడ్డు వెడల్పునకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కలెక్టర్ కు మొర పెట్టుకున్నారు. నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డు అధ్వాన్నంగా మారిందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలకు విద్యార్థులు బురదలోనే నడుచుకుంటూ వెళ్లడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం పడుతోందని కాలనీ వాసులు ఆరోపించారు.



## పీఆర్టీయూ టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ప్రకాష్



**ఆసిఫాబాద్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

పీఆర్టీయూ టిఎస్ రాష్ట్ర అసోసియేట్‌గా ఆడే ప్రకాష్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తానని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు మంజూరు కు కృషి చేస్తానని,317 జీవో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని, కెజిబివి, ఐటిడిఎ పరిధిలోని కాంట్రాక్టు ఉద్యోగ ఉపాధ్యాయులు ఎంటీఎస్ కోరకు కృషి చేస్తానని తెలిపారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరావు, అనిల్, మండల జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**బజార్‌హత్నూర్, జూలై 24 (ప్రభాత సమాచారం)**



మండల కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు జన్మదిన వేడుకలను గురువారం మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని రోగులకు పండ్లు ఫలాలు పంపిణీ, పారిశుద్ధ కార్మికులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ నేతృత్వంలో అనేక పథకాలు ఆవిష్కరించి, తెలంగాణ అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. అంతేకాకుండా ఈనెల 26వ తేదీన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన మెగా జాబ్ మేళా పోస్టర్ని ఆవిష్కరించారు. ఈ అవకాశాన్ని బోథ్ నియోజకవర్గ నిరుద్యోగులు, యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎన్ఈడిసిఏపి డైరెక్టర్ చిలుకూరి భూమయ్య, బిఆర్ఎస్ మండల కన్వీనర్ రాజారాం కానిందే, యువజన సంఘం అధ్యక్షులు దబ్బులు చంద్రశేఖర్, మాజీ జెడ్పిటిసి బలిరామ్, మాజీ సర్పంచులుసాయన్న , కుర్మె లక్ష్మణ్, రాథోడ్ విద్యాసాగర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గవ్వల సాయి చైతన్య, ఉప సర్పంచులు ప్రకాష్, వినోద్, నాయకులు దీసి రమణ, అరుణ్ కుమార్, మారుతి, ప్రేమ్ దాస్, నగనాథ్, నారాయణ, మధు, నగేష్, అనిల్ అన్న యూవ సేన నాయకులు శరత్ కృష్ణ , సాయి తారక్ పాల్గొన్నారు.



### ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు
## పోస్టులు మంజూరు

**ముథోల్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఖాళీగా వున్న 8 అధ్యాపక పోస్టులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ గురువారం తెలిపారు. కళాశాలలో 200కు పైగా విద్యార్థుల సంఖ్య ఉండడంతో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని ఇటీవల ముధోల్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుల తో కలిసి ఉన్నత విద్యామండలి చైర్మన్ బాల కృష్ణా రెడ్డిని కలిశారు. అలాగే విద్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రాలను అందించారు. దీంతో అధికారులు సానుకూలంగా స్పందించి 8 అధ్యాపక పోస్టులు మంజూరైనట్లు సమాచారం అందించదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కళాశాల అధ్యాపకులు కలిసి ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రశాంతంగా గురుకుల
## బ్యాక్ లాగ్ సీట్ల భర్తీ పరీక్ష

**నిర్మల్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలోని సోఫీనగర్‌లో నిర్వహించబడుతున్న బాలికల గురుకుల పాఠశాలలో గురువారం బ్యాక్ లాగ్ సీట్ల భర్తీ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఈ విద్యా సంవత్సరంలో ఈ పాఠశాలలో ఎనిమిదో తరగతిలో రెండు సీట్లకు ఖాళీలు ఏర్పడగా, ఖాళీల భర్తీ కొరకు ఇటీవల నోటిఫికేషన్ జారీ చేశారు. దానితో 25 మంది విద్యార్థినిలు దరఖాస్తు చేసుకున్నారు. అందువలన గురువారం ఈ ప్రవేశ పరీక్ష 25 విద్యార్థినీలకు నిర్వహించారు. పరీక్ష నిర్వహణను నిర్మల్ జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ పరమేశ్వర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జయంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పీఎం జన్‌మన్ పనులు వేగవంతం చేయాలి

**వీడియోకాన్ఫరెన్సులో కేంద్ర గిరిజన వ్యవహారాల కార్యదర్శి విభూ నాయర్**



**నిర్మల్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

పీఎం జన్‌మన్ (ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహాభియాన్) కార్యక్రమాన్ని వేగంగా పూర్తిచేయాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి విభూ నాయర్ రాష్ట్ర కలెక్టర్లకు సూచించారు. గురువారం సాయంత్రం ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గిరిజనుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన ఆధార్ నమోదు, జన్‌ధన్ ఖాతాలు, పక్కా ఇళ్లు, పీఎం కిసాన్, కిసాన్ క్రెడిట్ కార్డులు వంటి పథకాలను విజయవంతంగా అమలు చేయాలని, కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షణ చేయాలన్నారు. ఆది కర్మయోగి కార్యక్రమాన్ని క్రమబద్ధంగా అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కార్యదర్శి జిల్లాల్లో చేపడుతున్న మౌలిక వసతుల నిర్మాణం, స్థల సేకరణపై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, పీఎం జన్‌మన్ కింద చేపట్టాల్సిన అన్ని పనులు గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అనుమతి లభించిన గ్రామాల్లో అర్హుల గుర్తింపు కోసం పంచాయతీ కార్యదర్శులు సర్వే నిర్వహించాలని, సేకరించిన సమాచారం యాప్‌లో నమోదు చేయాలన్నారు. జిల్లాలోని 24 హాబిటేషన్లలో 771 పక్కా గృహాలు నిర్మించనున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీలు, వసతి గృహాలు, ప్రైమరీ పాఠశాలలు, రోడ్డు కనెక్టివిటీ, మల్టీపర్పస్ సెంటర్లు నిర్మించేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, డిపిఒ శ్రీనివాస్, పీడీ హౌసింగ్ రాజేశ్వర్, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఎల్డీఎం రామ్‌గోపాల్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధనం దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



### బీఆర్ఎస్ నాయకుల డిమాండ్
### మంచిర్యాల కలెక్టరేట్‌లో ఏవోకు వినతి

**మంచిర్యాల, జూలై 24 (ప్రభాత సమాచారం)**

పట్టణ ప్రగతి నిధులు వెచ్చించి ప్రధాన రహదారిపై నాలుగు ప్రాంతాల్లో రూ.నాలుగు కోట్లతో నిర్మించిన జంక్షన్‌లను కూల్చివేయడం దారుణమని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట రాజయ్య, పట్టణ అధ్యక్షుడు గాదెసత్యం డిమాండ్ చేశారు. గురువారం మంచిర్యాల కలెక్టర్ కార్యాలయ ఏవోకు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ 20 నెలల క్రితమే నిర్మించిన జంక్షన్‌లను కూల్చివేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జరిగిన మున్సిపల్ సమావేశంలో జంక్షన్‌ల వెడల్పు మాత్రమే తగ్గించాలని నిర్ణయం తీసుకున్నట్లు స్వయంగా ఎమ్మెల్యే పీఎస్సార్ చెప్పారని, కానీ అందుకు విరుద్ధంగా జంక్షన్‌లను కూల్చివేశారని అన్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నిర్మించిన నాలుగు జంక్షన్‌లలో ఐబీలో అంబేద్కర్ విగ్రహంతో పాటు పార్లమెంట్ నమూనాను ఏర్పాటు చేయాలని నిర్ణయించారని, కానీ కొంత ఆలస్యమైందన్నారు. మిగిలిన వాటిలో వెంకటేశ్వరటాకీసు చౌరస్తాలో వివిధ కులవృత్తుల వారికి సంబంధించిన నమూనా విగ్రహాలు, బెల్లంపల్లి చౌరస్తాలో త్రివిధ దళాలకు సంబంధించిన నమూనా విగ్రహాలు, లక్ష్మీటాకీసు చౌరస్తాలో ప్రకృతికి సంబంధించిన వివిధ ఆకృతుల నమూనాలను ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దారని తెలిపారు. ఎక్కడా ప్రమాదాలు జరుగకున్నా.. జరుగుతున్నాయంటూ చెప్పి మొత్తానికే కూలుస్తున్నారని మండిపడ్డారు. జంక్షన్‌ల కూల్చివేతలకు సంబంధించి ఎలాంటి అనుమతులు కూడా తీసుకోలేదని అన్నారు .కోట్లాది రూపాయలను వృథాచేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, ఆ నిధులను వారి నుంచే రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకోసం ఇస్తున్న ఇసుక మంచిర్యాలలో పక్కదారి పడుతున్నదని బీఆర్ఎస్ నాయకులు కలెక్టర్ కార్యాలయ ఏవోకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇసుక సరఫరా చేసే ట్రాక్టర్లకు ఫ్లెక్సీలు ఏర్పాటుచేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పల్లె భూమేశ్, వంగ తిరుపతి, నరేశ్, ఎర్రంతిరుపతి, తాజొద్దీన్, రాజు పాల్గొన్నారు.



## యూరియా కొరత ఏర్పడకుండా చూడాలి

**ఆదిలాబాద్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

యూరియా కొరత ఏర్పడకుండా చూడాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. గురువారం ఉట్నూరు పట్టణంలోని పిఎసిఎస్ గోదామును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలో ఉన్న స్టాక్ వివరాలను సిబ్బంది నుండి అడిగి తెలుసుకున్నారు. రైతులు వేసే వివిధ పంటలకు అవసరమైన యూరియా బస్తాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆయన వెంట అధికారులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

**బెల్లంపల్లి, జూలై 24 (ప్రభాత సమాచారం)**

మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో కేటీఆర్ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని స్థానిక హాస్పటల్ లో పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సుదర్శన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ, బీఆర్ఎస్, జాగృతి నాయకులు పాల్గొన్నారు.



# అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడేలా కృషి చేయాలి

**సారంగాపూర్, జూలై 24 (ప్రభాత సమాచారం)**



ప్రభుత్వ పాఠశాలలో విద్యాసామర్థ్యాలు పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. సారంగాపూర్ మండలం బీరవెల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అన్ని పాఠశాలలలో ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపి సామర్థ్యాలు విద్యార్థుల్లో మెరుగుపరచబడాలని, అందుకు తగిన విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అన్ని పాఠశాలలలో గ్రంథాలయాలను చక్కగా వినియోగించుకోవాలని, అందుకు కమిటీలు ఏర్పాటు చేసి, సరైన రిజిస్టర్ లను ఉపయోగించి, విద్యార్థులకు పుస్తకాలు అందించి విద్యార్థులలో పఠనం పట్ల ఆసక్తిని పెంపొందించాలన్నారు. పాఠశాలలో నిర్వహించిన అన్ని అంశాలను ఆన్లైన్లో నమోదు చేసి, రిపోర్ట్ లను జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా తరచుగా రిపోర్టులు ఆధారంగా ప్రధానోపాధ్యాయులచే సమీక్ష సమావేశాలు నిర్వహించాలని సూచించారు. పోక్సో చట్టం గురించి విద్యార్థులలో అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని అంశాలను ఆన్లైన్ చేయడంలో అశ్రద్ధ వహించకుండా వెంట వెంటనే ఆన్లైన్లో అప్లోడ్ చేసి జిల్లాను ముందంజలో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బి.మహేందర్, బీరవెల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.సాయన్న, జిల్లా విద్యాశాఖ సమన్వయకర్త జి.లింబాద్రి మరియు విద్యార్థులు కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**మందమర్రి, జూలై 24 (ప్రభాత సమాచారం)**



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు డిఆర్డిఓ పిడిఎస్ కిషన్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు లింగయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో జిల్లా వ్యాప్తంగా 155 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు విధులు నిర్వహిస్తున్నారని వీరికి కనీస వేతనం 26,000 అమలు చేయాలని కోరారు. ఉపాధి కూలీలకు రోజువారి వేతనం 400 రూపాయలకు పెంచుతూ, ఆర్థిక సంవత్సరంలో 150 రోజులు పనిదినాలు కల్పించాలని, గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ పే స్కేల్ అమలు చేయాలని, ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న అని స్థాయిల ఉద్యోగుల మాదిరిగా ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎఫ్టీఈలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు మంజూరు చేసి విధి నిర్వహణలో మరణించిన వారికి పది లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా అమలు చేయాలన్నారు. ఎన్ఎంఎంఎస్ ద్వారా అటెండెన్స్ అప్లోడ్ చేయుటకు గతంలో మాదిరిగా మొబైల్ అలవెన్స్ ఇవ్వాలని, అర్హులైన వారిని పంచాయతీ సెక్రెటరీ సహాయకులుగా నియమించాలని ఈ సందర్భంగా వారు కోరారు.



### అధికారులు అనుక్షణం
## అప్రమత్తంగా ఉండాలి
### ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా ఆదేశం
### శివసాగర్ ప్రాజెక్ట్ పరిశీలన

**ఆదిలాబాద్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గురువారం కలెక్టర్ రాజర్షి షా ఉట్నూర్ మండలం నాగపూర్ శివసాగర్ ప్రాజెక్ట్, పులి మడుగు బ్రిడ్జి, ముత్నూరులోని కల్వర్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా అతి భారీ వర్షాలు కురిస్తే ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉన్నందున ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా తగిన సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులమ ఆదేశించారు. అనంతరం ఉట్నూర్ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు యూరియా సరఫరా చేస్తున్న తీరుపై అరా తీశారు. యూరియా స్టాక్ ను పరిశీలించి ఇండెంట్ ఎప్పటికప్పుడు పంపించి స్టాక్ కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ యువరాజ్, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారి విఠల్, డిప్యూటి ఇంజనీర్ వినోద్, ఏఈలు ఉన్నారు.

## సారంగాపూర్ ఎంఈఓగా మహేందర్

**సారంగాపూర్, జూలై 24 (ప్రభాత సమాచారం)**



సారంగాపూర్ మండలం విద్యాశాఖ అధికారిగా కౌట్ల ఉన్నత పాఠశాల పీజీ హెడ్మాస్టర్ మహేందర్ ఇంచార్జ్ బాధ్యతలను స్వీకరించారు. ఇదివరకు ఎంఈఓగా విధులు నిర్వహించిన మధుసూదన్ ఇటీవలే గుండె పోటుతో మృతి చెందడంతో సీనియర్ ప్రతిపాదికన మహేందర్‌కు మండల బాధ్యతలను అప్పగిస్తూ జిల్లా విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేయడంతో గురువారం బాధ్యతలు స్వీకరించారు.

## 'భారీ వాహనాలకు అనుమతి ఇవ్వాలి'

**జన్నారం, జూలై 24 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలం మీదుగా భారీ వాహనాలను అనుమతి ఇవ్వాలని సామాజిక పోరాట సమితి ఆధ్వర్యంలో చేస్తున్న నిరాహార దీక్ష గురువారం తొమ్మిదో రోజుకు చేరుకుంది. సమితి నాయకులు భూమాచారి, బద్రి నాయక్ మాట్లాడుతూ భారీ వాహనాల రాకపోకలు జన్నారం మీదుగా ఉన్న నిషేధాన్ని ఎత్తివేసి యథావిధిగా భారీ వాహనాలు అనుమతి ఇవ్వాలని కోరారు. దీంతో ప్రజల ఉపాధి అవకాశాలు అడ్డంగిగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.

# తీర్థయాత్రలకు నిర్మల్ ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్ సర్వీసు

**నిర్మల్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని మహారాష్ట్రలోని భద్ర మారుతి హనుమాన్ ఆలయం గణేశ్వర జ్యోతిర్లింగ ఆలయానికి ప్రత్యేక బస్ సర్వీసు ఏర్పాటు చేయడం జరిగిందని నిర్మల్ డిఎం పండరీ తెలిపారు. నిర్మల్ డిపో ద్వారా లగ్జరీ బస్సు నిర్మల్ భైంసా నాందేడ్ ఔరంగాబాద్ మీదుగా ఈ యాత్ర స్థలాలకు తీసుకెళ్లి తిరిగి వస్తుందని తెలిపారు. పెద్దలకు 2000 వేల రూపాయలు చార్జి, పిల్లలకు 1200 చార్జి ఉంటుందని వివరించారు. తీర్థయా త్రలకు వెళ్లాలనుకునే వారు టీజీ ఆర్టీసీ నిర్మల్ బస్ స్టేషన్ కౌంటర్లు సంప్రదించాలని ఇతర వివరాలకు 99592 26003, 83280 21517 నంబర్లను సంప్రదించాలని సూచించారు. ఇతర వివరాలకు డిపో మేనేజర్ ను వివరాలను అడిగి తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.






## గ్రామపాలన అధికారి పరీక్షను

# పకడ్బందీగా నిర్వహించాలి

### వివిధ శాఖల అధికారులతో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సమీక్షా సమావేశం

**మంచిర్యాల, జూలై 24 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఈ నెల 27వ తేదీన జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగనున్న గ్రామ పాలన అధికారి పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి జిల్లా విద్య, విద్యుత్, వైద్య-ఆరోగ్య, సర్వే, పోలీస్, తహాశిల్దార్, మున్సిపల్ కమీషనర్లతో గ్రామపాలన అధికారి పరీక్ష, లైసెన్స్ సర్వేయర్ల పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు గ్రామపాలన అధికారులు, లైసెన్స్ సర్వేయర్లకు, మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు లైసెన్స్ సర్వేయర్లకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష నిర్వహణలో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జవాబు పత్రాల తరలింపు, స్ట్రాంగ్ రూమ్, పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించాలని, పరీక్ష రోజున ఉదయం పరీక్షా కేంద్రాన్ని సందర్శించి అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలని, వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్యులు, సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, హెల్త్ కిట్లు అందుబాటులో ఉంచాలని, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య నిర్వహణ, మంచిర్యాల మండల తహాశిల్దార్ ఆధ్వర్యంలో జె.ఎన్.టి.యు. నుండి పోలీసు శాఖ సమన్వయంతో పరీక్ష సామాగ్రి తీసుకు



వచ్చి పోలీసు భద్రత మధ్య ఉంచాలని తెలిపారు. ముఖ్య పర్యవేక్షకుల ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రంలో అభ్యర్థులు కూర్చునే విధానం, వెలుతురు, పారిశుద్ధ్యం, త్రాగునీరు, ఇతర మౌళిక సదుపాయాలు పర్యవేక్షించాలని, సరిపడా సిబ్బందిని నియమించుకోవాలని, నిబంధనల ప్రకారం పరీక్షా సామగ్రిని తీసుకోవాలని, జవాబు పత్రాల సీలింగ్, లేబులింగ్, ప్యాకింగ్ ప్రక్రియను పరీక్షల పరిశీలకుల సమక్షంలో పూర్తి చేసి జిల్లా కలెక్టర్కు నివేదిక అందించాలని తెలిపారు. పరిశీకులు, సిట్టింగ్ స్క్వాడ్ సమన్వయంతో పరీక్ష కేంద్రం నియంత్రణ, అభ్యర్థులకు సంబంధించిన ఎంప్లాయి ఐ.డి., హాల్ టిక్కెట్లను క్షుణ్ణంగా పరిశీలించాలని, పరీక్ష నియమ, నిబంధనలను పకడ్బంధీగా అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో పరీక్ష తేది, సమయం, పరీక్ష కేంద్రం, నిబంధనలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో నిర్వహించే గ్రామ పాలన అధికారి పరీక్షకు 70 మంది అభ్యర్థులు, లైసెన్స్ సర్వేయర్ల పరీక్షకు 156 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని, పరీక్ష సమయంలో పరీక్షా కేంద్రం సమీపంలో



సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. అమలు చేయడం జరుగుతుందని, 5 మంది కంటే ఎక్కువ మంది గుంపుగా ఉండకూడదని, పరీక్షా కేంద్రం సమీపంలో జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష రోజున 9 గంటల నుండి పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, 10 గంటల తరువాత ఎవరిని అనుమతించడం జరుగదని, మొబైల్ ఫోన్, టాబ్లెట్స్, పెన్ డ్రైవ్స్, బ్లూటూత్ పరికరాలు, చేతిగడియారాలు, కాలిక్యులేటర్స్, లాగ్ టేబుల్స్, వాలెట్లు, పర్సులు, నోట్స్, చార్ట్స్, లూస్ షీట్స్, రికార్డింగ్ పరికరాలు, హ్యాండ్బ్యాగ్స్, జోలాస్, పౌచెస్, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగదని, పరీక్షా కేంద్రం వద్ద ఎలాంటి క్లాక్ రూమ్ / స్టోరేజ్ సదుపాయం కల్పించడం జరుగదని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష ముందు రోజు తమ పరీక్షా కేంద్రాన్ని సందర్శించాలని తెలిపారు. అభ్యర్థులు బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్స్, హాల్టిక్కెట్, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు లను మాత్రమే తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు. జిల్లాలో పరీక్షలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

# విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి





**మందమర్రి, జూలై 24 (ప్రభాత సమాచారం)**

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ ఉమ్మడి పోరాట కమిటీ యూపీఎస్సి ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ సతీష్ కుమార్కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విద్యారంగం సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే దశలవారీ పోరాటంలో భాగంగా మండల తహసీల్దార్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతి పత్రాలు సమర్పించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, పిఆర్సిని ప్రకటించి అమలు చేయాలని, పెండింగ్ డీఎ లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ ను రద్దు చేసి, ఓపిఎస్ ను అమలు చేయాలని, 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులందరినీ, వారి వారి సొంత జిల్లాలకు పంపించాలని, 2003 డీఎస్సీ నిర్ణయం ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపచేయాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని కోరారు. ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులందరికీ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు జిఓ 25ను సవరించాలని, ఉద్యోగుల 29 రోజుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, టైం స్కేల్ ఇవ్వాలని, గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న గెస్ట్, పార్ట్ టైం ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు కనీస వేతనం ఇవ్వాలని, నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలన్నారు. గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు పోడేటి సంజీవ్, భూక్యా కిరణ్ కుమార్, దేవ రమేష్, అనంతరావు, వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కల్యాణ లక్ష్మి, షాదీముబారక్

# చెక్కులు పంపిణీ

### సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

**కౌటాల, జూలై 24 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం రోజు 49 మందికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను ఆడపిల్లల పెళ్లి కోసం మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ పథకంతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు పిలుపునిచ్చారు. నిన్న తలోడి గ్రామానికి చెందిన చాప్లే ఎమ్మాజీ పిడుగుపాటుకు గురై మృతి చెందడం చాలా బాధాకరమైన విషయం అని, వర్షాలు అధికంగా కురుస్తున్నందున పిడుగులు పడే అవకాశం ఉందని కావున వీలైనంత వరకు ఇండ్లలోనే ఉండాలని చెట్ల కింద ఉండరాదని రైతులకు సూచించారు. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలలో ఏ సమస్య ఉన్న తనకు కానీ, సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ప్రమోద్, పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, జూనియర్ అసిస్టెంట్ నారాయణ, భాజపా జిల్లా కార్యదర్శి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు కుంచాల విజయ్, మాజీ ఎంపిటిసి దుర్గం మోతిరాం, పులిబోగే బండురావు, కుంచాల సత్తయ్య, అశోక్, కుమార స్వామి, దుర్గం విజయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి కూలిన ఇల్లు

**జన్నారం, జూలై 24 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో అకాల వర్షాలకు నిరుపేద కుటుంబమైన మేకల భాగ్య ఇల్లు కూలిపోవడంతో వారికి కాంగ్రెస్ పార్టీ తరపున ఆర్థిక సహాయం చేయడం జరిగినదని మాజీ ఎంపీపీ మచ్చ శంకరయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండో లిస్టులో ఇందిరమ్మ ఇల్లు పెట్టిస్తామని భరోసా ఇవ్వడం జరిగినదన్నారు. ఇల్లు కూలిపోవడంతో నిరాశ్రయులైన వారికి 25 కిలోల బియ్యం, అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ గోపిచంద్ నాయక్, కిష్టాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద నాయక్ ఉపాధ్యక్షులు వాసాల భాస్కర్ జనరల్ సెక్రెటరీ సుధాకర్ జాయింట్ సెక్రెటరీ బాపూరావు కోశాధికారి వినయసాగర్ మల్లేష్ లచ్చన్న, కొమురయ్య పాల్గొన్నారు.



## వానొస్తే.. తిప్పలే!

**ముథోల్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మండలంలోని చింతకుంట, చింతకుంట తండా, ఆష్ట, కౌట తదితర గ్రామాల్లో ఆర్అండ్బి, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో కొనసాగుతున్న రోడ్లు చినుకు పడితే చిత్తడిగా మారాయి. స్వాతంత్రం వచ్చి దశాబ్దాలుగా మారిన ఈ గ్రామాల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారింది. ఈ గ్రామాల నుంచి ముధోల్, బాసర్, లోకేశ్వరం మండలాలకు వెళ్లాలంటే ఈ రోడ్లపై ప్రయాణించవలసి వస్తుంది. ఈ గ్రామాలలో రోడ్లు అద్వానంగా మారడంతో విద్యార్థులు విద్యను అభ్యసించడానికి పాఠశాలలకు వెళ్ళలేక పోతున్నారు. ఈ రోడ్డుపై ఆటోలు ద్విచక్ర వాహనాలు సైతం నడవలేని దుస్థితి నెలకొంది. మరొకవైపు రోడ్ల మరమ్మతు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటు న్నాయి. ఇప్పటికైనా పాలకులు అధికారులు పట్టించుకోని గ్రామీణ ప్రాంతా రోడ్లను మరమ్మతు చేయాలని స్థానికులు కోరుతున్నారు.





## కేటీఆర్ జన్మదిన వేడుకలు

**తాండూర్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

ఆపదలో ఆదుకునే పేదల పెన్నిధి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా తాండూర్ మండల కేంద్రం ఐబీలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బ దత్తుమూర్తి మాట్లాడుతూ పేదలకు ఏ కష్టమొచ్చినా, అర్ధరాత్రయిన కేటీఆర్ ఆదుకుంటూ పేదల పెన్నిదిగా పేరు తెచ్చుకుంటున్నారన్నారు. తెలంగాణను ప్రపంచంలో అగ్రభాగాన నిలబెట్టిన ఘనత కేటీఆర్ దేనని తెలిపారు. తెలంగాణను ఐటీ రంగంలో దేశం గర్వించేలా తీర్చిదిద్దారన్నారు. బీఆర్ఎస్ నాయకులు పూసాల ప్రణయ్, గట్టు సంతోష్, పురుషోత్తంగౌడ్, దత్తాత్రేయరావు, మాసాడి శ్రీరాములు, ఎలుక రాంచందర్, బోనగిరి చంద్రశేఖర్, పెర్క రాజన్న, జాడి పోశం, గడ్డం మణికుమార్, బోడ సతీష్, మద్దిబోయిన అర్జున్, ఎక్బాల్, క్రాంతి, మండిగ రవిందర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



**నిర్మల్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రం కొండాపూర్ వద్ద గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం కేటీఆర్ జన్మదినాన్ని పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా కోఆర్డినేటర్‌రామ్ కిషన్ రెడ్డి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం స్థానిక ఆసుపత్రిలోని గర్భిణీలకు పండ్లు, బ్లడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రాము, జాగృతి జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ చారి, బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ రిజ్వాన్ ఖాన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఢిల్లీ వెళ్లిన కాంగ్రెస్ నేతలు

**మంచిర్యాల, జూలై 24 (ప్రభాత సమాచారం)**

ఈనెల 25న ఢిల్లీలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీ సామాజిక న్యాయ సాధన సభకు మంచిర్యాల జిల్లా నుంచి పార్టీ నాయకులు గురువారం బయలుదేరి వెళ్లారు. డిసిసి అధికార ప్రతినిధి వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన బీసీలకు రాజకీయ, ఆర్థిక వాటా సాధన కోసం, హక్కుల సాధన కోసం చారిత్రాత్మక సభ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## ప్రాణహిత వరద ముంపు బాధితులను ఆదుకోవాలి

**వేమనపల్లి, జూలై 24 (ప్రభాత సమాచారం)**

వేమనపల్లి మండలంలోని ముల్కలపేట, రాచెర్ల గ్రామాల మధ్య ఉన్న పంటచేలల్లో, ప్రాణహిత నది బ్యాక్ వాటర్ ప్రవాహంతో వందల ఎకరాల పత్తి పంట నష్టపోయింది. కానీ ఇప్పటి వరకు అధికారులు పరిశీలించలేదు. ఈ రైతులకు న్యాయం చేయాలని, వెంటనే సర్వే చేసి నష్టపరిహారం ఇవ్వాలని బీజేపీ మండల అధ్యక్షుడు ఏటా మధుకర్ డిమాండ్ చేశారు.

## టీచర్‌గా మారిన కలెక్టర్.. విద్యార్థులకు గణితం బోధన



**కాసిపేట, జూలై 24 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ టీచర్‌గా మారారు. గురువారం కాసిపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసిన సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు గణితం సబ్జెక్టును బోధించారు. విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు గణితంపై పలు అంశాలను వివరించారు. కలెక్టర్ స్వయంగా మ్యాథ్స్ సబ్జెక్టుపై మెలుకువలు నేర్పిస్తుంటే విద్యార్థులు శ్రద్ధగా పాఠాలను విన్నారు. విద్యార్థులతో చాలాసేపు తరగతి గదిలోనే ఉండి పాఠాలు బోధిస్తూ కలెక్టర్ పలు విషయాలు వారితో చర్చించి వారిలో ఉత్సాహాన్ని నింపారు.

## కేజీబీవీ పాఠశాలను సందర్శించిన డీఈవో

**తాండూర్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య సూచించారు. గురువారం తంగళ్లపల్లి స్కూల్ కాంప్లెక్స్ సమావేశం, మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా స్కూల్ కాంప్లెక్స్‌లో అమలవుతున్న బెస్ట్ ప్రాక్టీసెస్‌ను పరిశీలించారు. ఉపాధ్యాయుల కృషిని ప్రశంసిస్తూ అభ్యాసం, హాజరు శాతం, విద్యా ప్రమాణాల పెంపు వంటి విషయాల్లో చూపుతున్న పట్టుదల ఆదర్శంగా ఉందని కొనియాడారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. పదో తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, విద్యా స్థాయిని పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభిరుచులు, డిజిటల్ కంటెంట్ వినియోగంపై ఆరా తీశారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ అంజయ్య, ఎంఈవో ఎస్ మల్లేశం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దుర్గం శ్రీనివాస్, ఉమాదేవి, కేజీబీవీ ఎస్వో కవిత, రిసోర్స్‌పర్సన్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## ఉదారత చాటుకున్న ఉమేష్

**బోథ్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

బోథ్‌లోని విలేజ్ డెవలప్మెంట్ కమిటీ భవనం వద్ద వర్షాకాలం సందర్భంగా చిత్తడిగా మారింది. దీంతో మొరం పోయామని సామాజిక కార్యకర్త చట్ల ఉమేష్ ను వీడిసి సభ్యులు కోరారు. ఈ మేరకు వీడిసి భవనం వద్ద మొరం పోయించారు. ఈ సందర్భంగా కృతజ్ఞతగా సామాజిక కార్యకర్త చట్ల ఉమేష్‌ను బోథ్ వీడిసి తరఫున గురువారం ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త చట్ల ఉమేష్ మాట్లాడుతూ, ప్రజలకు ఏ సమస్య ఉన్న నాకు తోచిన సహాయం చేస్తూ ముందుకు వెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షుడు అల్లకొండ పోతన్న, కోశాధికారి రమాకాంత్, ఉపాధ్యక్షులు ఎలుక రాజు, సయ్యద్ యాసిన్, మెడిచేల్మ ప్రవీణ్ సభ్యులు పాల్గొన్నారు.

## పిడుగు పాటు బాధిత కుటుంబాన్ని పరామర్శ ఎమ్మెల్యే

**కౌటాల, జూలై 24 (ప్రభాత సమాచారం)**

మండలం తలోడి గ్రామానికి చెందిన చాప్లే ఎమ్మాజీ పిడుగుపాటుకు గురై మృతి చెందారు. వారి కుమారుడు అజయ్ గాయపడ్డాడు. ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు గురువారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. చాప్లే ఎమ్మాజీ పిడుగుపాటుకు గురై మృతి చెందడం, వారి కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడం చాలా బాధాకరమైన విషయమని, ప్రభుత్వం తరపున రావాల్సిన సహాయం అందించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. పరామర్శించిన వారిలో కౌటాల ఎమ్మార్వో ప్రమోద్, భాజపా జిల్లా కార్యదర్శి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు కుంచాల విజయ్, మాజీ ఎంపిటిసి దుర్గం మోతిరాం, కుంచాల సత్తయ్య తదితరులు ఉన్నారు.



## సత్వర వ్యాధి నిర్ధారణే క్షయ వ్యాధి నివారణకు మార్గం



**తాండూర్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

సత్వర వ్యాధి నిర్ధారణ వల్ల రోగి ప్రాణాలను కాపాడటంతో పాటు వ్యాప్తిని క్షయవ్యాధిని నియంత్రించగలమని మంచిర్యాల జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ అన్నారు. గురువారం తాండూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కిష్టంపేట రైతు వేదిక ఆవరణలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులు, ప్రజలతో ఆయన మాట్లాడారు. రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు. జిల్లాలోని ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల వేయి రూపాయల చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గమమన అన్నారు. తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి, మద్యం సేవించే వారికి, పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో 134 మందికి అన్ని రకాల పరీక్షలు చేశారు. శిబిరంలో డాక్టర్లు ఝాన్సీ, లక్ష్మిప్రసన్న, శిరీష, గ్రామపంచాయతీ సెక్రటరీ ఉదయ్, అసుపత్రి సిబ్బంది, ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

## అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు



**మందమర్రి, జూలై 24 (ప్రభాత సమాచారం)**

ఎరువులను డీలర్లు అధిక ధరలకు అమ్మిన, ఇతర వస్తువులు కలిపి అమ్మిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్ తెలిపారు. గురువారం మండలంలోని పలు ఫెర్టిలైజర్ ఎరువుల దుకాణాలను, గోదాములను వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, ఆదిల్ పేట గ్రామంలోని మూలికా ఫెర్టిలైజర్స్ ఎరువుల దుకాణాలను, గోదాములను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఛత్రు నాయక్, సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్, మండల తహశీల్దార్ సతీష్ కుమార్, పట్టణ అదనపు ఎస్ఐ నూనె శ్రీనివాస్‌లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్ మాట్లాడుతూ, ప్రతి ఎరువుల దుకాణం నందు స్టాకు నిలువలు, ధరల పట్టిక రైతులకు కనపడేలా తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. ఈ వానా కాలం సీజన్ గాను రైతులకు కావలసినవి అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించారు. వ్యవసాయ సాగు కొరకు మాత్రమే యూరియా అమ్మాలని, పారిశ్రామిక ప్రయోజనాలకు అమ్మకూడదని తెలిపారు. రైతులతో మాట్లాడుతూ, యూరియా ,ఇతర ఎరువుల లభ్ధిత గురించి, వాటి ధరల గురించి అడిగి, రైతులకు ఇబ్బంది లేదని తెలుసుకున్నారు. రైతులు యూరియా, ఎరువుల కొరకు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ వానా కాలం సీజన్ కు గాను సరిపడా స్టాక్ ను జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా ఎప్పటికప్పుడు తెప్పించడం జరుగుతుందని తెలిపారు. రైతులు అధిక మోతాదులో ఎరువులను వాడి, పంట భూములను నిస్సారం చేయకూడదని సూచించారు. అదేవిధంగా రైతులు నానో యూరియా, నానో డిఏపి ల పైన మొగ్గు చూపించాలన్నారు. అదేవిధంగా ప్రతి పట్టాదారు సంబంధిత వ్యవసాయం విస్తరణ అధికారి వద్ద ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతిలు పాల్గొన్నారు.

# పీఎంశ్రీ పథకం ప్రభుత్వ పాఠశాలలకు వరం

**కాగజ్‌నగర్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రఖ్యాత పీఎంశ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో ఈ రోజు క్లస్టర్ లెవల్ స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఎంశ్రీ పథకం వల్ల ఎన్నో ప్రభుత్వ పాఠశాలలకు నిధులు అందాయని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ కృషి చేస్తుందని తెలియజేశారు. జవహర్ నవోదయ విద్యాలయాల్లో చదివిన విద్యార్థులు ఎంతో మంది ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు అయ్యారని, ఉన్నత పదవులు అధిరోహించడం సంతోషకరమైన విషయమని తెలిపారు. అనంతరం స్పోర్ట్స్ మీట్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జవహర్ నవోదయ ప్రిన్సిపల్ ఆర్.కృష్ణ, వైస్ ప్రిన్సిపల్ పార్వతి, అధ్యాపకులు రామయ్య, మంజుల తదితరులు పాల్గొన్నారు.






## కేటీఆర్ జన్మదిన వేడుకలు

**దండేపల్లి, జూలై 24 (ప్రభాత సమాచారం)**

కేటీఆర్ జన్మదిన వేడుకలు గురువారం దండేపల్లి మండల కేంద్రంలో ఘనంగానిర్వహించారు ఈ సందర్భంగా మండల తెరాస నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి సీట్లు పంపిణీచేశారు ఈ కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్.గోళ్ళ రాజమల్లు రమణ పతిపాక శ్రీనివాస్ గోట్ల భుమన్న కొల్లూరి రవి బొమ్మెన మహేష్ పూరేళ్ల లక్ష్మణ్ సుధాకర్ తిరుపతి తదితరుకు పాల్గొన్నారు.

## బెజ్జూర్ మండలంలో...

**బెజ్జూర్ :** మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బెజ్జూర్ మండల ప్రాథమిక సహకార సంఘం మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అర్షద్ హుస్సేన్ మండల పార్టీ అధ్యక్షులు బుస సారయ్య, మిఠాయిలు పంపిణీ చేశారు. మళ్లీ వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖాజా మెయినొద్దీన్, సందయ్య, వసంత్, బక్కయ్య, అబ్బాస్, బాబురావు పాల్గొన్నారు.



## బీటీ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి**

**అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే పాల్వాయి**

**సిర్పూర్ (టి), జూలై 24 (ప్రభాత సమాచారం)**

రైల్వే స్టేషన్ నుండి ఎస్సీ కాలనీ వరకు నిర్మిస్తున్న బీటీ పనులను పర్యవేక్షించిన సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది, వర్షా కాలంలో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ, డీఈ లక్ష్మీనారాయణ, ఏఈ క్రాంతి, భాజపా మండల అధ్యక్షులు లావణ్య, నీరటి సత్యనారాయణ, ఒడ్డేటి నాని, నేరెళ్ల అశోక్, మామిడి బాలాజీ, కుమార స్వామి, అశోక్ ఆర్య, రాజశేఖర్, మహేష్, ప్రశాంత్, సాయి, జావిద్ పాల్గొన్నవారు.



## కేటీఆర్‌ను కలిసిన మండల నాయకులు

**భీమారం, జూలై 24 (ప్రభాత సమాచారం)**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా భీమారం మండల బీఆర్ఎస్ నాయకులు గురువారం కేటీఆర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గజ్వేల్ లోని కేసీఆర్ నివాసమైన ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కలిశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో చెన్నూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్య రాజ్ కుమార్ నాయక్, యువ నాయకులు భూక్య రాజు నాయక్, రాజేష్ నాయక్, నవీన్ నాయక్, ఆలోత్ ప్రవీణ్ నాయక్ తదితరులున్నారు.



## మ్యాచింగ్ గ్రాంట్ చెక్కు అందజేత



**మందమర్రి, జూలై 24 (ప్రభాత సమాచారం)**

ఏరియాలోని కేకే-5 గనిలో కోల్ కట్టర్‌గా విధులు నిర్వహిస్తూ, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మోకనపల్లి లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు మ్యాచింగ్ గ్రాంట్ చెక్కును అందజేశారు. గురువారం గని ఆవరణంలో నిర్వహించిన కార్యక్రమంలో కేకే గ్రూప్ ఏజెంట్ డి.రాంబాబు హాజరై, లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు 15 లక్షల రూపాయల 80 వేల రూపాయల మ్యాచింగ్ గ్రాంట్ చెక్కును అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మృతునికి సింగరేణి నుండి ఏడు లక్షల 50 వేల రూపాయలు, అదే విధంగా ఉద్యోగుల నుండి సేకరించిన ఏడు లక్షల 80 రూపాయలు మొత్తం కలిపి 15,80,000 చెల్లించడం జరిగిందన్నారు. వీటిలో సింగరేణి సంబంధించిన 7 లక్షల 50 వేల రూపాయలను ఫిక్స్ డిపాజిట్ చేసి అందించామన్నారు. డబ్బులను జాతీయ బ్యాంకులో పొదుపు చేసుకుని కుటుంబ అవసరాలకు మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ శంభూనాథ్ పాండే, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, గని రక్షణ అధికారి రమేష్, సంక్షేమ అధికారిని ఏ రవళి, ఏఐటియుసి గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా విద్యాశాఖ అధికారులు**

# వసతి గృహాలను సందర్శించాలి

**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలను మండల విద్యాధికారులు ప్రతి రోజు విధిగా సందర్శించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఎంఈఓలు, సెర్ప్ ఏపీఎంలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో సౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. విద్యార్థుల శ్రేయస్సు కొరకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులపై ఇప్పటి నుంచి ఉపాధ్యాయులు దృష్టి సారించాలని, సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేని చోట ప్రత్యామ్నాయ ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని తెలిపారు. 2వ విడత ఏక రూప దుస్తులు విద్యార్థులకు అందించేందుకు విద్యార్థుల కొలతలు తీసుకుని సిద్ధం చేయాలని ఏపీఎంలను ఆదేశించారు. మొదటి విడతలో విద్యార్థులకు రూ.100కు ఏక రూప దుస్తులు అందించేందుకు డిక్లరేషన్ తీసుకోవాలని, దుస్తులు కుట్టిన మహిళా సంఘాల ఖాతాల్లో నిధులు త్వరగా జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కొరకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు.






## స్వీయ రక్షణపై ప్రజలకు అవగాహన

**ఖానాపూర్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ మండలంలోని బాదనకుర్తి గ్రామంలో ప్రజలకు ఎన్డీఆర్ఎఫ్ బృందం సభ్యులు స్వీయ రక్షణపై అవగాహన కల్పించారు. వివిధ ప్రమాదాలు జరిగినప్పుడు తమను తాము ఎలా రక్షించుకోవాలో తీవ్రంగా గాయపడి ఉన్న వారిని ఎలా రక్షించాలో గురువారం ఉదయం గ్రామస్తులకు వివరించి అవగాహన కల్పించారు. అతి వర్షాలతో వరద ప్రమాదం, పిడుగు ప్రమాదం, అగ్ని ప్రమాదం, భూకంపం, యాక్సిడెంట్ ప్రమాదాలు జరిగితే తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.

## మంత్రి వివేక్‌ను కలిసిన శ్రీనివాస్



**ఆదిలాబాద్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

తెలంగాణా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామిని దళిత సేన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ కలిశారు. గురువారం హైదరాబాదులోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మంత్రిని అభినందించారు.కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ సౌత్ ఇండియా అధ్యక్షులు దిగంబర్ కాంబ్లె ఉన్నారు.

## చెన్నూర్‌లో వీధి కుక్కల పట్టివేత

**చెన్నూర్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

చెన్నూర్ పట్టణంలో వీధి కుక్కల నియంత్రణకు అధికారులు చర్యలు చేపట్టారు. కుక్కల పట్టివేతకు ప్రత్యేక సిబ్బందిని రప్పించి పట్టణంలోని పలు వీధుల్లో తిరుగుతున్న వీధి కుక్కలను పట్టుకున్నారు. శస్త్ర చికిత్సల నిమిత్తం మంచిర్యాలలోని జంతు సంరక్షణ కేంద్రానికి తరలించినట్లు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తెలిపారు.







# పోలీసులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

- రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝు
- పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీసు అధికారులతో సీపీ సమీక్షా సమావేశం..

**మంచిర్యాల, జూలై 24 (ప్రభాత సమాచారం)**
పోలీసులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝు అన్నారు. గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారు లతో అర్ధవార్షిక నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీసులు బాధ్యతాయు తంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. డివిజన్ స్థాయిలో జోన్‌ల వారీగా పెండింగ్ కేసులకు సంబంధించి స్థితిగతులపై సమీక్షలో పోలీసు అధికారులతో మాట్లాడారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి, ఫోక్సో, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాలు, హత్య కేసులకు సంబంధించిన ఆరు నెలల కాల వ్యవధిలో జరిగిన కేసుల పరిష్కారం వివరాలపై చర్చిరారు. నేరాల నియంత్రణ కోసం పోలీసు అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ కేసులు ఒక పెద్ద సమస్యగా మారాయని వీటిపైన ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత పోలీసులకు ఉందన్నారు. అందుబాటులో ఉన్న టెక్నాలజీతో పాటు శాస్త్రీయ పద్ధతిని కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా తిను పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. గంజాయి, అక్రమ రవాణా, సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇతర కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీతోపాటు శాస్త్రీయ పద్ధతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలన్నారు. అనవసరమైన ఘటనలలో ఎవరిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించకూడదని, ఏదైనా సంఘటన జరిగినప్పుడు తప్పక వీడియోగ్రాఫి తప్పక చేయించాలన్నారు. నేరదర్యాప్తు, నిందితులపై నేరా నిరూపణలో బలమైన సాక్ష్యంగా మారుతుందన్నారు. గతంలో నమోదైన పెండింగ్‌లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతోపాటు నిందితులకు కోర్టులో శిక్షలు పడేలా తగిన సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికా రులు వేగంగా స్పందించాలన్నారు. రానున్న పంచాయితీ ఎన్నికలను దృష్టిలో వుంచుకోని స్టేషన్ అధికారులు తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి తగిన సమాచారాన్ని సేకరించాలని, ప్రతి గ్రామంలో తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. ప్రతి ఒక్క గ్రామం, కాలని, ముఖ్య ప్రదేశాలు, సమస్యత్మకంగా ఉన్న గ్రామలు, వ్యక్తుల, ప్రజాప్రతినిధులు, జనాభా, అన్ని వివరాలు అందరికి తెలిసి ఉండాలన్నారు. ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహిరంచాలని, దొంగతనాలు జరగ కుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, నేరాల నియంత్రణ కు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ము మ్మరం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, పెద్దపల్లి డిసిపిలు ఏ. భాస్కర్, కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, మంచిర్యాల, జైపూర్, బెల్లంపల్లి ఏసిపిలు ఆర్. ప్రకాష్, వెంకటేశ్వర్లు, రవి కుమార్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏ.ఆర్ ఏసిపి ప్రతాప్, సిఐలు, ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రామకృష్ణాపూర్ పట్టణంలో
# కేటీఆర్ జన్మదిన వేడుకలు

**రామకృష్ణాపూర్, జూలై 24 (ప్రభాత సమాచారం)**
బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను రామకృష్ణాపూర్ పట్టణంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. గురువారం చెన్నూరు నియోజవర్గ ఇన్చార్జ్ డాక్టర్ రాజా రమేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి గాంధారి మైసమ్మ ఆలయంలోకి ప్రత్యేక పూజలు నిర్వహించి కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు. గులాబీ శ్రేణులతో కలిసి రామకృష్ణాపూర్ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఒకరికొకరు కేక్ తినిపించుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కంబగోని సుదర్శన్ గౌడ్,రామిడి కుమార్,పోగుల మల్లయ్య,గడ్డం రాజు, జక్కన బోయిన కుమార్, వెంకటేశం, సత్తయ్య, భూమన్న గౌడ్, నందిపేట సదానందం, పైతార్ ఓదెలు, టైలర్ రాజు, పిల్లి సతీష్,రామిడి లక్ష్మీకాంత్, చంద్రగిరి కిరణ్, కల్వల సతీష్, మనీ తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి

## కుమ్రంభీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**రెబ్బెన, జూలై 24 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. రెబ్బెన మండలం వంకులంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం సందర్శించి వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలన్నారు. ఆహారం తయారు చేసే సమయంలో తాజా కూరగాయాలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా ముఖ్యమని తెలిపారు. అనంతరం మండలంలోని కైరిగాం గ్రామంలో పల్లె దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేసి మందుల స్టాక్,



ఆసుపత్రికి సంబంధించిన రిజిస్టర్‌ను పరిశీలించారు. విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున సిబ్బంది అంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈయన వెంట వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీతారం, తహసిల్దార్ సూర్య ప్రకాష్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజుర గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా : అరిగెల

**ఆసిఫాబాద్, జూలై 24 (ప్రభాత సమాచారం)**
రాజుర గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్, బీజేపీ సీనియర్ నాయకుడు అరిగేలా నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని రాజుర గ్రామంలో 2 లక్షల రూపాయల ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన హైమస్ట్ లైట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఎస్సీ కాలనీకి వెళ్లే రోడ్డును త్వరలో బాగు చేపిస్తమని, పోచమ్మ ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం ఇటీవల బోరు వేయడం జరిగిందన్నారు. త్వరలో సోలార్ లైట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. అలాగే గ్రామంలో నెలకొన్న ఇతర సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దుడిసే అత్మరాం, బొట్టుపల్లి సాంబయ్య, లోనారే జయరామ్, బొట్టుపల్లి గోపాల్, లోనార్ వసంత్ రావు, దుడిసే ప్రకాష్, శ్రీకాంత్ తదితరులున్నారు.





# 'ప్రభుత్వ కార్యక్రమాల్లో మాజీలు'

**మంచిర్యాల, జూలై 24 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ అధికారిక, ప్రభుత్వ ఖర్చులతో నిర్వహించే కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జోక్యం చేసుకోవడం విమర్శలకు తావిస్తున్నది. ప్రజల చేత, ప్రజల కోసం ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనవచ్చు. కానీ పదవీకాలం ముగిశాక కూడా కొందరు కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ అధికారిక కార్యక్రమం పాల్గొనడం, లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేయడం చర్చనీయాంశంగా మారింది. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ లీడర్లే రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఎలాంటి ప్రొటోకాల్ పదవుల్లో లేకపోయినా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తూముల నరేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేశ్, కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు బానేశ్, పూదరి ప్రభాకర్ తదితరులు రేషన్ కార్డులు పంపిణీ చేయడం వివాదాస్పదంగా మారింది.

# చట్టాలపై అవగాహన ఉండాలి

## నిర్మల్ సెషన్ కోర్టు జడ్జి రాధిక

**కుభీర్, జూలై 24 (ప్రభాత సమాచారం)**
మారుమూల గ్రామాల్లో నివసిస్తున్న గిరిజ నులు చట్టాలపై ప్రాథమిక అవగాహన కలిగి ఉండాలని నిర్మల్ సెషన్ కోర్టు జడ్జి రాధిక అన్నారు. కుబీర్ మండలంలోని డోడర్నా గ్రామంలో న్యాయ సేవా సదస్సు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో జడ్జి రాధిక మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగపరుచుకోవాలన్నారు. 18 గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఉన్న స్థితిగతులను పరిశీలించనున్నానన్నారు. వ్యవసాయదారులు మోసపోకుండా విత్తనాల, ఎరువుల, పురుగు మందుల రసీదులను జాగ్రత్తగా ఉంచాలన్నారు. నష్టపోతే కంజుమర్ కోర్టును విధానాన్ని వివరించారు. సఖీ కేంద్రం, గిరి వికాసం పథకం లాంటివి వినియోగించుకోవాలన్నారు. అక్కడ ఉన్న బాలుర ఆశ్రమ పాఠశాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరి చారు. తహసీల్దార్ శివరాజ్, ఎంపీడీవో సాగర్ రెడ్డి, ఎస్సై కృష్ణారెడ్డి, వ్యవసాయ అధికారి సారిక, వైద్యాధికారి రాథోడ్ ఉన్నారు.

# పీవీటీజీల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

**ఆసిఫాబాద్, జూలై 24 (ప్రభాత సమాచారం)**
ప్రధాన మంత్రి జన్‌మన్ పథకం కింద పీవీటీజీల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కేంద్ర గిరిజన మంత్రిత్వ వ్యవహారాల కార్యదర్శి విభూనాయర్ అన్నారు. ప్రధాన మంత్రి జన్ మన్ పథకం, ఆధీక్మయోగి పథకం అమలుపై గురువారం న్యూఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్‌తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధీకర్మయోగి పథకంపై గిరిజనుల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని చెప్పారు. మహిళా సంఘాల సభ్యులు గ్రామైక్య సంఘ సభ్యులు, కుల సంఘాల పెద్దలు, స్వచ్ఛంద సంస్థలతో ఆదివాసీ గ్రామాల్లో ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రధాన మత్రి జన్‌మన్ పథకం కింద పీవీటీజీ గ్రామాలలో సేవలు కల్పించాలని సూచించారు. జిల్లా కేంద్రలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో వీసీ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అధికారులతో కలిసి హారజయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి జన్‌మన్ పథకం కింద పీవీటీజీ గ్రామాలలో 23 కమ్యూనిటీ మల్టీపర్పస్ సెంటర్ల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటామని, పీవీటీజీల కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పీవీటీజీ గిరిజన గ్రామాలలో 8 రహదారుల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని, నాలుగు వసతి గృహాల పనులు కొనసాగుతున్నాయని, ప్రతి ఇంటికి సిద్దమైన తాగునీరు. విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. పది మొబైల్




యూనిట్ల ద్వారా వైద్య సేవలు అందించం జరుగుతుందని, 33 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి పీవీటీజీ గ్రామంలో మొబైల్ సేవలు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, సంక్షేమాధికారి భాస్కర్, డీఎంఅండ్‌హెచ్ఓ సీతారాం, విద్యుత్ శాఖ ఎస్ఈ శేషారావు, హౌసింగ్ పీడీ వేణుగోపాల్ పాల్గొన్నారు.

MOVIE TIME
శుక్రవారం | 25 జూలై | 2025

## చిరు–అనిల్ రావిపూడి మూవీకి టైటిల్ ఫిక్స్..



అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 157వ సినిమాకి ఇంకా అధికారిక టైటిల్ ఖరారు కాలేదు. దీనికి 'మెగా 157' అనే వర్కింగ్ టైటిల్‌తో షూటింగ్ జరుగుతోంది. అయితే, ఈ సినిమాకు "మన శంకరవరప్రసాద్" అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లుగా వార్తలు వచ్చాయి. తాజాగా దర్శకుడు అనిల్ రావిపూడి కూడా ఇదే టైటిల్ అని అర్థం వచ్చేలా ఓ ట్వీట్ చేశారు. ముచ్చటగా మూడో షెడ్యూల్ పూర్తి చేసుకున్నట్లు అనిల్ రావిపూడి ఎక్స్ వేదికగా తెలిపారు. "మన శంకరవరప్రసాద్ గారు' ముచ్చటగా మూడో షెడ్యూల్‌ని కేరళలో పూర్తి చేసుకుని వచ్చారు" అని ఓ వీడియోను షేర్ చేశారు. అయితే ఇందులో ప్రత్యేకంగా 'మన శంకర వరప్రసాద్' పేరుకు కోట్స్ పెట్టడంతో మూవీ టైటిల్ ఇదే అని చిరు అభిమానులు అనుకుంటున్నారు. రంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 22న సినిమా టైటిల్‌ను, ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసే అవకాశం ఉందని సమాచారం. ఇందులో చిరంజీవి సరసన నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా, కేథరీన్ థెరిస్సా కూడా మరో కీలక పాత్రలో కనిపించనుంది. ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్‌తో ఒక అతిథి పాత్ర చేయిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాను 2026 సంక్రాంతికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమాలో 70% కామెడీ, 30% ఎమోషనల్ డ్రామా ఉంటుందని దర్శకుడు అనిల్ రావిపూడి వెల్లడించారు. చిరంజీవి డ్యూయెల్ రోల్ చేస్తున్నారని కూడా కొన్ని వార్తలు సూచిస్తున్నాయి. ఈ చిత్రంలో చిరంజీవి ఒక స్కూల్ డ్రిల్ మాస్టర్‌గా శివశంకర వరప్రసాద్‌గా కనిపించనున్నారని కూడా ఒక టాక్ ఉంది. ఈ సినిమాలో చిరంజీవికి కొత్త లుక్, డిక్షన్, బాడీలాంగ్వేజ్‌తో ఒక ప్రత్యేకమైన పాత్రలో కనిపించబోతున్నారని టాక్.



## స్టార్ హీరోయిన్ కి కలిసిరాని కాలం!

యంగ్ బ్యూటీ శ్రీలీల ప్రస్తుతం టాలీవుడ్ లో టాప్ హీరోయిన్ గా దూసుకుపోతుంది. స్టార్ హీరోల నుంచి కుర్ర హీరోల వరకు అందరి సినిమాల్లో ఈ ముద్దుగుమ్మనే మెరుస్తుంది. అయితే వరుస అవకాశాలు వచ్చినప్పటికీ లక్ మాత్రం కలిసి రావడం లేదు. ఆమె ఖాతాలో వరుసగా ఫ్లాపులు పడుతున్నాయని టాక్. ఇప్పటివరకు ఈ ముద్దుగుమ్మ చేసిన సినిమాల్లో 'భగవంత్ కేసరి' తప్పా.. ఆ తర్వాత వచ్చిన సినిమాలన్నీ నిరాశపరిచాయి. ఇటీవల విడుదలైన 'జూనియర్' సినిమా కూడా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. మొదటి రోజు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ .. రెండో రోజు పూర్తిగా చల్లబడింది. ఇక 'హరిహర వీరమల్లు' సినిమా రాకతో 'జూనియర్' దాదాపుగా థియేటర్ల నుంచి వెళ్లిపోయిందని చెబుతున్నారు. దీంతో ఈ సినిమా కూడా శ్రీలీల ఫ్లాప్ లిస్ట్‌లో చేరిందని టాక్. జూనియర్' సినిమాకు ముందు కూడా శ్రీలీల నటించిన 'స్కంద', 'ఆదికేశవ', 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్', 'రాబిన్ హుడ్' వంటి సినిమాలు ఆమెకు పెద్దగా కలిసి రాలేదు. శ్రీలీల పాత్రలకు సినిమాల్లో పెద్దగా ప్రాధాన్యత ఉండటం లేదని.. కేవలం గ్లామర్, డాన్స్ కోసమే అన్నట్లుగా కనిపిస్తోందని నెటిజన్ల అభిప్రాయం. 'జూనియర్' సినిమాలో ఆమె పాత్ర కేవలం పాటలకే పరిమితమైందని, సెకండాఫ్‌లో ఒక పాటలో తప్ప ఆమె కనిపించలేదని టాక్. ప్రస్తుతం శ్రీలీల పవన్ కళ్యాణ్ 'ఓజీ' తో పాటు పలు హిందీ సినిమాల్లో నటిస్తోంది. 'ఓజీ ' సినిమాతోనైనా ఈ బ్యూటీ ఫ్లాప్ స్ట్రీక్ బ్రేక్ అవుతుందా? అని అనుకుంటున్నారు నెటిజన్లు.



## బాడీ హగ్గింగ్ డ్రెస్ లో రకుల్ స్టన్నింగ్ లుక్స్..

రకుల్ తాజాగా బ్లాక్ బాడీ హగ్గింగ్ డ్రెస్ లో రకుల్ స్టన్నింగ్ లుక్స్ నెట్టింట అందాల సునామీ సృష్టిస్తున్నాయి. అద్భుతమైన చర్మ సౌందర్య, నాజూకు ఆకృతితో నెటిజన్లను ఫిదా చేస్తోంది. ఒకప్పుడు టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా రాణించిన రకుల్.. ప్రస్తుతం బాలీవుడ్ పై ఫోకస్ పెట్టింది. బాలీవుడ్ లో వరుస ప్రాజెక్టులతో బిజీ ఉంది ఈ ముద్దుగుమ్మ. సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ.. సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు తన ఫ్యాషన్ లుక్స్ తో అభిమానులను ఆకట్టుకుంటుంది ఈ ఫిట్ నెస్ ఫ్రీక్. తాజాగా బ్లాక్ బాడీ హగ్గింగ్ డ్రెస్ లో రకుల్ స్టన్నింగ్ లుక్స్ నెట్టింట అందాల సునామీ సృష్టిస్తున్నాయి. అద్భుతమైన చర్మ సౌందర్య, నాజూకు ఆకృతితో నెటిజన్లను ఫిదా చేస్తోంది.సినిమాలతో పాటు ఫిట్ నెస్ పై కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది ఈ బ్యూటీ. ఎల్లప్పుడూ జిమ్ లో కసరత్తులు చేస్తూ కనిపిస్తుంది. రకుల్ తెలుగులో రామ్ చరణ్, తారక్, మహేష్ వంటి స్టార్ హీరోలకు జోడీగా నటించి అలరించింది. ప్రస్తుతం రకుల్ హిందీలో 'దే దే ప్యార్ దే 2', 'మేరే హస్‌బెండ్ కీ బీవీ', రామాయణం సినిమాలు సైన్ చేసింది. వీటితో పాటు తమిళ్లో ఇండియన్ 3 సీక్వెల్ చేస్తుంది. 'రామాయణం' లో రకుల్ శూర్పణఖ పాత్రలో కనిపించబోతున్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

## అదనపు కలెక్టర్ దీపక్ తివారి





**లింగాపూర్, జూలై 24 (ప్రభాత సమాచారం)**
వర్షాకాలం వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వైదులతో మా ట్లాడారు. వైద్యులు, సిబ్బంది స్థానికంగా ఉండి రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు మందుల కొరత లేకుండా చూసుకోవాలని చెప్పారు. ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలో చేయించుకేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంత రం మండల కేంద్రంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. త్వరగా పూర్తయ్యేలా చూడాలని ఏఈలకు సూచించారు. వర్షాలు బాగా కురుస్తున్న నేపథ్యంలో వనమహోత్సవంలో భాగంగా మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ భాలికల విద్యాల యంలో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. విద్యాలయంలో సమస్యలను ఆడగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యామైన భోజనం ఆందించాలని చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థులకు భోజనం తయారు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతీ రోజు తాజా కూరగాయలను మాత్రమే వాడాలని, నిలువ ఉంచిన వాటిని వాడవద్దన్నారు. అదే విధంగా పరిశుభ్రతను పాటించాలన్నారు. ఆయన వెంట డీఎల్పీవో ఉమర్‌హుస్సేన్, ఎంపీడీవో రామచందర్, ఎంపీవో రజనికాంత్, హౌసింగ్ ఏఈ శ్రీకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అరవింద్, మండల విద్యాధికారి శ్రీనివాస్, కేజీబీవీ ప్రత్యేకాధికారిణి ప్రసన్నభారతి తదితరులు ఉన్నారు.




## విద్యార్థులకు చదువుతో పాటు

# క్రమశిక్షణా ముఖ్యమే

**నిర్మల్, జూలై 24 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ ముఖ్యమని అర్బన్ మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం నిర్మల్ పట్టణంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో స్కూల్ లీడర్ల ఎంపిక ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పిఓ కుష్బూ జిల్లా అధికారి అంబాజీ నాయక్ ఆదేశాల మేరకు ఎన్నికలను నిర్వహించడం జరిగిందని విద్యార్థుల చేత ఎన్నికైన వారు పాఠశాలలో క్రమశిక్షణ లీడర్షిప్ ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజమౌళి ఉపాధ్యాయులు నాందేవ్, జైశ్రీ తుకారం తదితరులు ఉన్నారు.

## పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ కోసం

# నమోదు చేసుకోవాలి

**మంచిర్యాల, జూలై 24 (ప్రభాత సమాచారం)**
2025-26 విద్యా సంవత్సరానికి గాను పోస్ట్మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు ఈ-పాస్లో విద్యార్థులు తమ వివరాలు నమోదు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి తెలిపారు. నూతన / రెన్యువల్ కొరకు జిల్లాలోని కళాశాలలు, విద్యార్థులు ఆన్‌లైన్‌లో www.telangana.epass. cgg. gov. in వెబ్ సైట్ ద్వారా తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. సి.ఈ.టి.ఎస్. ద్వారా కన్వీనర్ కోటాలో చేర్చిన విద్యార్థుల వివరాలు నమోదు చేయడం వలన పోస్ట్మెట్రిక్ స్కాలర్షిప్ మంజూరు చేయడానికి వీలు కల్పించబడుతుందని, స్కాలర్షిప్ పొందాలనుకునే విద్యార్థులు సెప్టెంబర్ 30వ తేదీ లోగా తమ వివరాలు నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని, కళాశాలలు తమ రిజిస్ట్రేషన్, విద్యార్థులు నమోదు చేసుకోవాలని తెలిపారు.

# వృత్తి శిక్షణతో ఉపాధి అవకాశాలు

**ఆదిలాబాద్, జూలై 24 (ప్రభాత సమాచారం)**
వృత్తి నైపుణ్య శిక్షణ పొందితే ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థ, షిరిడీ సాయి సేవా సొసైటీ సంయుక్తంగా సాం ఘిక సంక్షేమశాఖ కార్యాలయ ఆవరణలోని భవ నంలో ఏర్పాటు చేసిన ఉచిత వృత్తి విద్య, నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని కలెక్టర్ గురువారం ప్రారంభించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రామా నంద తీర్థ గ్రామీణ సంస్థ, షిరిడీ సాయి సొసైటీ సంయుక్తంగా వృత్తి నైపుణ్య కేంద్రం నిర్వహణకు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, దళితాభివృద్ధి శాఖ అధికారి సునీతాకుమారి, షిరిడి సాయి సేవా సొసైటీ అధ్యక్షుడు, సాయిలింగి వృద్ధాశ్రమం నిర్వా హకుడు దెబ్బడి అశోక్, ఉపాధ్యక్షుడు నాలం అనిల్, ప్రధాన కార్యదర్శి శివన్న, కోశాధికారి దశరథ్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## అటవీ ఆంక్షలకు నిరసనగా

# నేడు జన్నారం మండల బంద్



**జన్నారం, జూలై 24 (ప్రభాత సమాచారం)**
కవ్వాల్ టైగర్ జోన్ జన్నారం అటవీ డివిజన్ గుండా భారీ వాహనాల రాకపోకలను పగటి పూట అనుమతించకపోవడాన్ని నిరసిస్తూ శుక్రవారం జన్నారం మండల బంద్ నిర్వహించనున్నారు. రాకపోకల నిషేధంతో అనేక రకాలుగా నష్టపోతున్నామని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పగలు భారీ వాహనాలను అనుమతించాలని డిమాండ్ చేస్తూ సామాజిక కార్యకర్త భూమాచారి, బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు బద్రినాయక్ తొమ్మిది రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. మండల ప్రజలు, అన్ని పార్టీల వారు దీక్షలో పాల్గొని మద్దతునిస్తున్నారు. అటవీ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బంద్‌కు వ్యాపార, వాణిజ్య, విద్యాసంస్థలు మద్దతు ప్రకటించాయి. నిషేధంతో పెరిగిన ధరలు సిమెంటు, కంకర, నిత్యావసరాలకు సంబంధించిన భారీ వాహనాలను లక్సెట్టిపేట నుంచి దండేపల్లి, జన్నారం మీదుగా, ఇటు గుడిహత్నూర్, ఉట్నూర్ నుంచి జన్నారం మీదుగా అనుమతించడం లేదు. దీంతో దూరభారం పెరిగి వాహనదారులు అద్దె పెంచడంతో వాటి ధరలను వ్యాపారులూ పెంచు తున్నారు. ఫలితంగా ప్రజలపై భారం పడుతోంది. లారీలు, ఐచర్ వ్యాన్ వంటి వాహనాలనూ అనుమ తించకపోవడంతో హోటళ్లు, కిరాణ దుకాణాలు వంటి చిరువ్యాపారులకు నష్టం వాటిల్లుతోంది. గతంలో రాత్రి 9గంటల నుంచి ఉదయం 6గంటల వరకే భారీ వాహనాల రాకపోకలు నిషేధించగా.. మూడేళ్లుగా పగలూ అనుమతించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల అటవీ బోర్డు సమావేశంలో రాకపోకలకు సుముఖత వ్యక్తం చేసి నట్లు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ తెలిపారు. అధికారులు దృష్టి సారించి భారీ వాహనాల రాకపోకలకు అనుమతించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# కాలనీల్లో మొక్కల పంపిణీ

**నిర్మల్, జూలై 24 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలోని 42 వార్డులలో 500 చొప్పున వివిధ రకాల మొక్కలను పంపిణీ చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. వనమత్సవాలలో భాగంగా మొక్కలను ప్రతి ఇంట ఐదు చొప్పున నాటే బాధ్యత ప్రజలదేనని చెప్పారు. వార్డుల వారీగా భవిష్యత్తులో ఉంటాయన్నారు. కార్యనిర్వహక పర్యవేక్షకులు అజరుద్దీన్, మహమ్మద్ ఫయాజ్ ఉన్నారు.

# నిర్దేశిత విత్తనాలను విక్రయించాలి



**జన్నారం, జూలై 24 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం నిర్దేశించిన ఎరువులు విత్తనాలను మాత్రమే వ్యాపారులు అమ్మాలని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష, వ్యవసాయ అధికారి సంగీత స్పష్టం చేశారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వారు జన్నారంలోని పలు ఫెర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్‌గా ఏర్పడి ఎరువులు, యూరియా దుకాణాలను తనిఖీ చేస్తున్నామన్నారు.

# కేటీఆర్ జన్మదిన వేడుకలు

**కుభీర్, జూలై 24 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు ఎన్నిల అనిల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రానున్నదని దీమాను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు నినాదాలు చేశారు. ఉద్యమ నాయకుడు పుప్పాల పిరాజి, మాజీ సర్పంచ్ జీ బాబు, దత్తు, దత్తు సింగ్, గంధం పోశెట్టి కార్యకర్తలు పాల్గొన్నారు.



# వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలివ్వాలని వినతి




**ముథోల్, జూలై 24 (ప్రభాత సమాచారం)**
విఆర్ఎల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ గురువారం ముథోల్ తహశీల్దార్ కార్యాలయంలో విఆర్ఏ జేఏసీ ఆధ్వర్యంలో తహశీల్దార్ శ్రీలతకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. 2020 సెప్టెంబర్ 9న గత ప్రభుత్వం అసెంబ్లీలో విఆర్ఏలకు,పే స్కేలు వారసులకు ఉద్యోగులు ఇస్తామని ప్రకటించినా.. నేటివరకు అమలు చేయాలేదని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 20 5 55 మంది విఆర్ఏ లు డిగ్రీ చదివిన వారిని జూనియర్ అసిస్టెంట్‌గా, ఇంటర్ చేసిన వారికి రికార్డు అసిస్టెంట్‌గాపదో తరగతిలోపు చదివినవారిని ఆఫీస్ సబర్డినేట్‌గా రెవెన్యూ శాఖతోపాటు, మున్సిపల్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, విద్య, వైద్య , శాఖలో చేర్చారని అన్నారు. మిగతా 3797 మంది విఆర్ఎల వారసులకు ఉద్యోగా ఉత్తర్వులు ఇవ్వకుండా గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని వారు ఆరోపించారు. జీవో నెంబర్ 81, 85 ప్రకారం వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు వస్తాయని ఆశతో రెండు సంవత్సరం లుగా ఎదురుచూస్తున్న జీవోలు ఇచ్చినా స్పందన లేదని వారు పేర్కొన్నారు. కొందరు తండ్రి ఉద్యోగం కోసం అన్నదమ్ములకున్న అరెకరం భూమిని రాసిచ్చారని వారు వాపోయారు. అప్పులు చేసి తమ సోదరులకు లక్షల రూపాయలు వాటి కింద ఇచ్చారని వారు పేర్కొన్నారు. ఉద్యోగం రాక చేసినప్పులకు వడ్డీలు పెరిగి ఆర్థికంగా మానసికంగా నష్టపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నవీన్, ముత్యం, భూమన్న, పోతన్న, తదితరులు, పాల్గొన్నారు.

# డబ్బులు వసూలు చేసిన ముఠా సభ్యుల అరెస్టు

తాంసి, జూలై 24 (ప్రభాత సమాచారం)
తన సొంత ఎద్దులను విక్రయించే దుకు తీసుకెళ్తున్న రై తును బెదిరించి డబ్బులు వసూలు చేసిన ఏడుగురు ముఠా సభ్యులపై కేసు నమోదు చేయగా నలుగురిని గురువారం అరెస్టు చేసినట్లు రూరల్ సీఐ ఫణీందర్ తెలిపారు. తలమ దుగు మండలంలోని కుచులాపూర్ గ్రామానికి చెందిన ఆత్మరాం గతేడాది సెప్టెంబర్ 28న మహారాష్ట్రకు చెందిన బొలెరో వాహనాన్ని అద్దెకు తీసుకుని తన పశువులను ఆది లాబాద్‌లో విక్రయించేందుకుబయలుదేరాడు. ఈక్రమంలో పొన్నారి గ్రామ శివారులో ఆదిలాబాద్‌కు చెందిన రోహిత్ షిండే, విశ్వ తేజ, దగ్జుయ్, మహేష్, శివ, రమేష్‌వైరాగి, విజయ్ కేంద్ర వాహనాన్ని అడ్డుకుని డ్రైవర్‌పై చేయి చేసుకోవడంతో పాటు రైతును బెదిరించి రూ.10వేలు ఇ వ్వాలని డిమాండ్ చేశారు. కేసు నమోదు చేసి నలుగురిని అరెస్టు చేశామని, ముగ్గురు పరారీలో ఉన్నట్లు తెలిపారు.



## యూరియా తరలిస్తున్న నిందితుడి అరెస్ట్

జైనథ్, జూలై 24 (ప్రభాత సమాచారం)
ఈనెల 8న రెండు వాహనాల్లో 150 యూరియా బస్తాలను మహారాష్ట్రకు తరలిస్తున్న ముఠాను అరెస్టు చేసి బేల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు సీఐ సాయినాథ్ తెలిపారు. ఇం దులో ప్రధాన నిందితుడైన సునీల్ను గురువారం అరెస్టు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభు త్వం సబ్సిడీపై అందిస్తున్న ఎరువులను ముఠాగా ఏర్పడ్డ కొందరు అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తు న్నారన్నారు. ముఠాలో కీలక సభ్యుడైన హైదరాబాద్ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ సొసైటీ ప్రొ ప్రయిటర్ ను అదుపులోకి తీసుకుని రెండు వాహనాలను సైతం సీజ్ చేసినట్లు తెలిపారు.ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## విద్యుదాఘాతంతో తండ్రీ కొడుకులకు తీవ్ర గాయాలు

ఆదిలాబాద్, జూలై 24 (ప్రభాత సమాచారం)
విద్యుదాఘాతంతో తండ్రీ కొడుకులు తీవ్రంగా గాయపడిన ఘ టన గురువారం ఆదిలాబాద్‌లో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. అంబేద్కర్ నగర్‌కు చెందిన అఫ్రోజ్ ఖురే షి తన కొడుకు కైఫ్ తో కలిసి తన ఇంటి స్లాబ్ పైకి వెళ్లాడు. ఈ క్రమంలో వర్షం ఉండడంతో పైన ఉన్న హై ఓల్టేజీ విద్యుత్ తీగల కారణంగా విద్యుదాఘాతానికి గురయ్యారు. దీంతో తీవ్ర గాయాలపాలైన వారిని వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది వసీం, రేఖ వారిని రిమ్స్‌కు తరలించారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ఆసిఫాబాద్, జూలై 24 (ప్రభాత సమాచారం)
కాగజ్‌నగర్ మండలం అందవెల్లి బ్రిడ్జ్ సమీపంలో పెద్దవాగు ఒడ్డుకు గుర్తు తెలియని మృతదేహం లభ్యం అయ్యింది. గురు వారం స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అంద జేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఈస్గాం ఎస్ఐ కళ్యాణ్ మృతదేహాన్ని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. వాగులో ప్రమాదవశాత్తు పడి చనిపోయారా లేక ఇతర కారణాలా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు దర్యాప్తు చేస్తున్నారు.

## నేరాల నియంత్రణకు కార్డెన్ సర్చ్



తాండూర్, జూలై 24 (ప్రభాత సమాచారం)
నేరాల నియంత్రణ కోసమే కార్డెన్‌సెర్చ్ చేపడుతున్నామని రెబ్బెన సీఐ బుద్దే స్వామి అన్నారు. కైరిగూడ గ్రామంలో గురు వారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మా ట్లాడుతూ.. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలన్నారు. 10 లీటర్ల గుడుంబా, నెంబర్ ప్లేట్‌లేని 5 ద్విచక్ర వాహ నాలు, సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసు కుని జరిమానా విధించారు. కార్యక్రమంలో రెబ్బెన, తిర్యానీ ఎస్సైలు చంద్రశేఖర్, శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువతిని దూషించిన వ్యక్తిపై కేసు

ఆదిలాబాద్, జూలై 24 (ప్రభాత సమాచారం)
ఆదిలాబాద్ పట్టణంలోని అటెండర్ కాలనీకి చెందిన యువతిని వాట్సాప్‌లో అసభ్యకరంగా దూషించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. మహారాష్ట్రలోని పారస్‌కు చెందిన కిరణ్ వాట్సాప్‌లో చాటింగ్ చేసి యువతిని ఇబ్బందులకు గురిచేశాడు. దీంతో బాధితు రాలు జూన్ 6న ఫిర్యాదు చేయగా గురువారం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వివరించారు.

## రోడ్లపై చెత్త వేసిన వారికి జరిమానా




నిర్మల్, జూలై 24 (ప్రభాత సమాచారం)
అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్, మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు రోడ్లపైన చెత్త వేసిన వారికి మున్సిపల్ అధికారులు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ .. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని.. ఇకపై రోడ్లపై చెత్త వేస్తే భారీ జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. వ్యాపారస్తులం దరూ రోడ్లపై చెత్త వేయకుండా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆయన కోరారు. అలాగే రోడ్లపై ఉన్న వ్యాపార సముదాయాలను తొలగించాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ సుభాష్ , టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సాయి కిరణ్, శానిటరీ ఇన్స్పెక్టర్లు దేవదాస్, ప్రవీణ్ కుమార్,మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం



గుడిహత్నూర్, జూలై 24 (ప్రభాత సమాచారం)
మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై గురువారం ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి కంటైనర్ ఢీ కొట్టి ఒకరు ఘటన స్థలంలో అక్కడికక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. ఏఎస్ఐ దిలీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మహ రాష్ట్రలోని కిన్వట్ తాలూకా సావీరి గ్రామానికి చెందిన గుట్టే భానుదాస్ (75) మహారాష్ట్ర బోదడి గ్రామానికి చెందిన గుట్టే బాపూరావ్ ఇద్దరు వృద్దులు నిర్మల్ వైపు నుండి ఆదిలాబాద్ వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో అదే రహదారి గుండా వస్తున్న కంటైనర్ అతివేగంగా వీరి ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి ఢీకొట్టగా గుట్టే భానుదాస్ ఘటన స్థలంలోనే అక్కడికక్కడ మృతి చెందగా గుట్టే భాపూరావ్ కు తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని గాయాల పాలైన గుట్టె బాపూరావ్ కు ఆదిలాబాద్ లోని రిమ్స్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ దిలీప్ కుమార్ పేర్కొన్నారు.

## నాలలో వృద్ధుడి మృతదేహం

ముథోల్, జూలై 24 (ప్రభాత సమాచారం)



నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో ఓ వృద్ధుడి మృతదేహం నాలలో విగతజీవిగా పడివుండడం గురువారం ఉదయం వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గంగ సముద్రవార్ ఎల్లప్ప (75) సొంత గ్రామం సొండ్లి నుండి గత పుష్కర కాలంగా బతుకు తెరువు కొరకు బాసర వచ్చాడు. బాసర లోనే చెప్పుల దుకాణం పెట్టి, జీవనం సాగిస్తున్నాడు. అయితే నేటి ఉదయం నాలలో విగతజీవిగా పడి ఉండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీ సులు సంఘటన స్థలానికి చేరుకొన్నారు. బాడీని బయటకు తీయడానికి స్థానిక గ్రామపంచాయతీ సిబ్బంది నాలాపై వేసిన స్లాబ్‌ను పగల కొట్టి బాడీని బయటకు తీశారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలనుంది.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

భీమిని, జూలై 24 (ప్రభాత సమాచారం)



విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన భీమిని మండలం పెద్దపేట గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, భీమిని ఎస్సై విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్ద పేట గ్రామా నికి చెందిన వపాక. పోశన్న (49) సంవత్సరాలు గురువారం మధ్యా హ్నం రెండు గంటల ప్రాంతంలో ఇంట్లో కూలర్ వేసేం దుకు వెళ్లాడు. కూలర్ ఒక్కసారిగా షాక్ కొట్టడంతో విద్యు దాఘాతానికి గురయ్యాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించేలోపే అప్పటికే మృతి చెందాడు.

## పాముకాటుతో మహిళ మృతి

మందమర్రి, జూలై 24 (ప్రభాత సమాచారం)



పాము కాటుతో మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని తుర్క పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పట్టణ ఏఎస్ఐ మజీద్ తెలిపిన వివరాల ప్రకారం తుర్కపల్లి గ్రామానికి చెందిన గృహిణి మంద శ్రీలత బుధవారం ఉదయం కాలకృత్యాల కోసం బయటకు వెళ్లగా, ఆమె కుడికాలు మడమపై పాము కాటు వేసింది. వెంటనే ఆమె విషయాన్ని ఆమె భర్త మంద రాజుకు తెలుపగా వెంటనే కుటుంబ సభ్యులు 108అం బులెన్స్ లో ఆమెను మొదట మంచిర్యాల ప్రభుత్వ తరలించి, అనంతరం మెరుగైన చికిత్స కొరకు కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా, చికిత్స పొందుతూ శ్రీలత అదే రోజు మృతి చెందింది. ఈ మేరకు మృతురాలి భర్త రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఉరేసుకుని ఒకరు ఆత్మహత్య

లోకేశ్వరం, జూలై 24 (ప్రభాత సమాచారం)



ఉరేసుకుని ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని మన్మద్ గ్రామానికి చెందిన భోజన్న (45) వ్యవ సాయం చేసు కుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రెండేళ్ల క్రితం అప్పుచేసి కుమార్తె ప్రవ శిక వివాహం జరిపిం చాడు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక మద్యా నికి బానిస య్యాడు. గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.



## ఖండాల జలపాతం మింగేసింది..

### గల్లంతైన విద్యార్థి మృతదేహం లభ్యం

ఆదిలాబాద్, జూలై 24 (ప్రభాత సమాచారం)



ఆదిలాబాద్ రూరల్ మండలం ఖండాల జలపాతంలో గల్లంతైన విద్యార్థి మృతదేహం లభ్యమైంది. ఆదిలాబాద్ పట్టణం లోని ఖుర్షాపూర్ కాలనీకి చెందిన సర్మార్ దొంగల్ సింగ్-జెడి యాకవర్ దంపతుల పెద్ద కుమారుడు మనోహర్ సింగ్(15) స్థానిక గౌతమ్ మోడల్ స్కూల్లో పదో తరగతి చదువుతున్నాడు.కాగా బుధవారం పాఠశాలకు సెలవు కావడంతో తోటి మిత్రులతో కలిసి ఖండాల జలపాతానికి వెళ్లాడు. జలపాతం వద్ద స్నానాలు చేస్తుండగా ప్రమా దవశాత్తు లోతు తెలియక మునిగిపోయాడు. స్నేహితులు కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. పోలీసులు స్థానిక జాలర్లు, డీడీఆర్ఎఫ్ బృందాలతో జలపాతంలో గాలింపు చర్యలు చేపట్టగా గురువారం మృతదేహం లభ్యమయింది. దీంతో బాధిత కుటుంబంలో విషాదం నెలకొంది. కాగా ఈ విద్యార్థి మంగళవారం తాను చదువుతున్న పాఠశాలలో చురుకుగా ఉండే విద్యార్థి మనోహర్ మరణంతో పాఠశాలలోనూ విషాదఛాయలు అలుముకున్నాయి.

## నకిలీ ఆధార్ కార్డులు తయారు చేస్తున్న ఒకరి అరెస్ట్

ఆదిలాబాద్, జూలై 24 (ప్రభాత సమాచారం)
నకిలీ ఆధార్ కార్డులు తయారు చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు టూటౌన్ సీఐ కరుణాకర్ రావు తెలిపారు. మధ్యప్రదేశ్‌కు చెందిన చరణ్ సింగ్, సందీప్ పట్టణంలోని భాగ్యనగర్, క్రాంతి నగర్‌లో స్థానిక ఆధార్ కార్డులు, ఇతర నకిలీ ఐడీ ప్రూఫ్‌లను తయారు చేసి మధ్యప్రదేశ్‌కు చెందిన తమ సంబంధీకులకు పంపిస్తున్నారు. వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈవిధంగా పాల్పడుతున్నట్లు చెప్పారు. అనుమానం వచ్చిన పోలీసులు వారిని విచారించగా ఈ విషయం బయటపడింది. చరణ్ సింగ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిం చగా, సందీప్ పరారీలో ఉన్నట్లు వివరించారు.



# కలెక్టర్ గారు.. అటవీ అధికారులకు నచ్చజెప్పండి..!!

- పోడు రైతులను ఇబ్బంది పెడితే.. సిరిచెల్మ లాంటి సంఘటనలు పునావృత మౌతాయి జాగ్రత్త..!
- దశబ్దాలా నుంచి సాగు చేసుకొంటున్న భూముల్లో మొక్కలు నాటుతామంటే కుదరదు
- పోడు భూముల్లో అటవీ అధికారులు కాలు పెడితే రైతులు నాకే నేరుగా ఫోన్ చేయాలి
- నేనే స్వయంగా వచ్చి రైతులకు అండగా నిలుస్తా
- పోడు పేరుతో ఆదివాసీలను ఇబ్బందులకు గురిచేస్తారా!
- అటవీ అధికారుల తీరుపై తీవ్రంగా స్పందించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

దశబ్దాల నుంచి అటవీ భూముల్లో సాగు చేసుకొంటున్న రైతులపై అటవీ అధికారుల వేధింపులు తీవ్ర మయ్యాయి. రైతులు అగ్గయి లేవకముందే పరిస్థితిని చక్కదిద్దాలి.. కలెక్టర్ గారు.. అటవీ అధికారులకు నచ్చజెప్పండి..పరిస్థితులు ఇలాగే కొనసాగితే సిరిచెల్మ లాంటి సంఘటనలు పునావృత మౌతాయి జాగ్రత్త..అంటూ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ అటవీ అధికారుల తీరును దుయ్యబట్టారు. గురువారం ఉట్నూర్‌లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, అదనపు కలెక్టర్ శ్యామలా దేవి కార్యక్రమం లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రసంగించిన ఎమ్మెల్యే ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూనే అటవీ అధికారుల తీరు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తుందని ఆవేదన వ్యక్తంచేసారు.దశబ్దాల నుంచి రైతులు సాగుచేసుకొంటున్న పోడు భూముల్లో మొక్కలు నాటె ప్రయత్నం చేయడం, రైతులను వేదించడం అటవీ అధికారులకు పరి పాటైపోయిందని అన్నారు. ఉట్నూర్ మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన గిరిజనేతర రైతులు దశబ్దాల నుంచి పోడు వ్యవసాయం చేస్తున్నారని ఇప్పుడు ఆ భూముల్లో మొక్కలు నాటెందుకు అటవీ అధికారులు ప్రయత్నించడం, ట్రెంచులు తవ్వడంలాంటి పనులు చేస్తు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. దశబ్దాల నుంచి సాగు చేసుకొంటున్న భూముల్లో మొక్కలు నాటుతామంటే కుదరదు పోడు భూముల్లో అటవీ అధికారులు కాలు పెడితే రైతులు నాకే నేరుగా ఫోన్ చేస్తే నేనే స్వయంగా వచ్చి రైతులకు అండగా నిలుస్తానని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ రైతులకు అభయమిచ్చారు.



# ఉప్పొంగిన వాగులు.. వంకలు

- పలుచోట్ల నిలిచిన రాకపోకలు
- పంట పొలాల్లోకి భారీగా వరద
- చింతలమానేపల్లిలో పర్యటించిన సబ్‌కలెక్టర్ శ్రద్ధాశుక్లా
- తంగళ్లపల్లిలో ఇండ్లను పరిశీలించిన ఎంపీడీవో
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



**ఆసిఫాబాద్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టీ) మండలంలో రెండు మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షం పడుతున్నది. సిర్పూర్(టీ)-డోర్‌పల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలోని బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహిస్తుండడంతో డోర్‌పల్లి, కొమ్ముగూడ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. చీలపల్లి గ్రామానికి వెళ్లే దారిపై నుంచి వరద ప్రవహిస్తుండడంతో కొన్ని గంటల పాటు రాకపోకలు నిలిచాయి. బెజ్జూరు మండలంలో రైతులు, కూలీలు వర్షంలో తడుస్తూనే వ్యవసాయ పనులు చేపట్టారు. పొలాల్లో భారీగా వరద నిలిచింది. చింతలమానేపల్లి మండల వ్యాప్తంగా ఎడ తెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏకదాటిగా కురిసిన వర్షానికి దిందా-కేతిని గ్రామాల మధ్య వాగు ఉప్పొంగి ప్రవహించడంతో దిందా గ్రామ వాసులకు రాక పోకలు నిలిచి పోయాయి. అలాగే శివపల్లి వాగు, బాబాసాగర్, నాయకపుగూడ వాగు ఉప్పొంగి ప్రవహిస్తుంది. అయినప్పటికీ గ్రామస్థులు ప్రమాదకంగా వాగు గుండా ఎడ్లబండిపై దాటారు. మండల కేంద్రంలోని పలువురి ఇళ్లలోకి వరద నీరు చేరింది. కార్యదర్శి ఆసీఫ్ ఆలీ ఆధ్వర్యంలో నీటిని మళ్లించారు. అలాగే పంట పొలాలు, చేనులలో రోడ్లపై వరద నీరు పారింది. దిందా వాగు ఉధృతిని గురువారం కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా పరిశీలించారు. ఆమె వెంట తహసీల్దార్ దౌలత్, పోలీసు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు. బెజ్జూరు మండలంలో గురువారం ఉదయం నుంచి ఎడ తెరిపి లేకుండా ముసురు వాన కురుస్తోంది. దీంతో వ్యవసాయ పనులకు వెళ్లే రైతులకు ఆటంకం కలిగింది. : కెరమెరి మండల వ్యాప్తంగా బుధవారం రాత్రి నుంచి ముసురు వర్షం కురిసింది. దీంతో రైతులు తమ వ్యవసాయ పనులు చేయడానికి వీలు లేకుండా పోయింది. అలాగే లక్మాపూర్ వాగు పొంగడంతో పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దహెగాం మండల వ్యాప్తంగా గురువారం ముసురు వర్షం కురిసింది. దీంతో వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు ఇంటికే పరిమితమయ్యారు. గురువారం ఉదయం నుంచి ఎడ తెరిపి లేకుండా ము సురు వాన కురుస్తోంది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉచ్చమల్లవాగు, పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఆగర్‌గూడ గ్రామంలోని ఇంటి గోడలు కూలిపోయాయి.



# ఎస్సారెస్పీలోకి వరద నీరు

**కడెం, జూలై 24 (ప్రభాత సమాచారం)**

శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి స్వల్పంగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1091 అడుగులు (80.5 టీఎంసీలు) కాగా ప్రస్తుతం 1068. 80 అడుగులు (21.369 టీఎంసీ లు) నిల్వ ఉంది. గతేడాది జూలై 24న ప్రాజెక్టులో 1070.60 అడుగులు (24.376 టీఎంసీల) నీరు నిల్వ ఉంది. గోదావరినది ఎగువ నుంచి 2,579 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్ట్‌లోకి వచ్చి చేరు తోంది. ఈ ఏడాది జూన్ 1 నుంచి ఇప్పటి వరకు 11.519 టీఎంసీల నీరు వచ్చి చేరింది.

# మనస్తాపంతో ఒకరి బలవన్మరణం

**కాగజ్‌నగర్, జూలై 24 (ప్రభాత సమాచారం)**



మనసాపంతో ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. కాగజ్‌నగర్ మండలంలోని భట్టుపల్లి గ్రామానికి చెందిన నస్పూరి రాం చందర్ (38) భార్య ఏడేళ్ల క్రితం అడిని విడిచిపెట్టి వెళ్లగా ఒంటరిగానే ఉంటున్నాడు. దీంతో మనస్తాపా నికి గురై మంగళవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లి పెద్దవాగులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం అందవెల్లి, బోడపల్లి గ్రామాల మధ్య మృతదేహం కనిపించడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# ఉమ్మడి జిల్లాలో ముగిసిన డైట్ ప్రవేశాలు

**ఆదిలాబాద్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

డైట్ కళాశాలల్లో ప్రవేశాలు గురువారంతో ముగిశాయి. ఐదేళ్లుగా నవంబర్, డిసెంబర్ మాసాల్లో ప్రవేశాలు జరుగుతుండగా ఈ ఏడాది ప్రభుత్వం ముందుగానే కౌన్సెలింగ్ నిర్వ హించింది. మొదటి విడత జూలై 1న, రెండో విడత జూలై 7, మూడో విడత జూలై 23న అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టిందని ప్రభుత్వ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ ప్రభుత్వ డైట్ కళాశాలలో తెలుగు మీడియంలో 50 సీట్లకు 46 సీట్లు భర్తీ కాగా నాలుగు మిగిలిపో యాయి. ఇంగ్లిష్ మీడియంలో 50 సీట్లకు గానూ 47 భర్తీ కాగా మూడు మిగిలాయి. ఉర్దూ, లో 50 సీట్లకు గానూ 40 భర్తీ కాగా 10 మిగిలాయి. మీడియం కళాశాలలో 40 సీట్లకు గానూ భైంసాలోని జేపీ 39 భర్తీ కాగా ఒక్కసీటు మిగిలింది. నిర్మల్లోని పం చశీల్ కళాశాలలో 40 సీట్లకు గానూ 39 భర్తీ కాగా ఒక సీటు మిగిలింది. ఉట్నూర్‌లోని పూలాజీబాబా కళాశాలలో 40 సీట్లకు గానూ 35 భర్తీ కాగా ఐదు సీట్లు మిగిలాయి. మంచిర్యాలలోని ఎస్ఆర్ఎం కళాశాలలో 40 సీట్లకు గానూ 38 భర్తీ కాగా రెండు మిగిలాయి. ఆదిలాబాద్ లోని వివేకానంద కళాశాలలో తెలుగు మీడియంలో 40 సీట్లకు గానూ 28 భర్తీ కాగా 12 సీట్లు మిగిలాయి. ఇంగ్లిష్ మీడియంలో 40 సీట్లకు గానూ 35 భర్తీ కాగా 5 సీట్లు మిగిలినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు క్రమంతప్పకుండా హాజరు కావాలని సూచించారు. ఫేషియల్ అటెండెన్స్ ద్వారా హాజరు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైనా తరగతులకు గైర్హాజరైతే వారిని పరీక్షలకు అనుమతించడం జరగదని వివరించారు.

# ఆర్జీయూకేటీలో గ్లోబల్ కోటా ఫీజుపై కౌన్సెలింగ్



**ముథోల్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

ఆర్జీయూకేటీలో బాసర, మహమూబ్‌నగర్ కేంద్రాల్లో గ్లోబల్ కోటా కింద సీట్లు పొందే విద్యార్థులు చెల్లించాల్సిన ఫీజుపై వారి తల్లిదండ్రులకు బాసర ట్రిపుల్ ఐటీలో గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ విద్యార్థులు, తల్లిదండ్రులతో ముఖాముఖి మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరంలో అడ్మి షన్లు పొందే విధానం, అందుబాటులో ఉన్న కోర్సులు, విద్యా విధానం, సీట్లు, ఫీజు విధానం, క్యాంపస్ వసతులను వివరించారు.

# విదేశీ విద్యా పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

**మంచిర్యాల, జూలై 24 (ప్రభాత సమాచారం)**

2025-26 విద్యా సంవత్సరానికి అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం కొరకు అర్హులైన షెడ్యూల్డ్ కులముల విద్యార్థులకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు సిహెచ్. దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులకు 20 లక్షల రూపాయల ఉపకార వేతనం అందించడం జరుగుతుందని, యు.ఎస్.ఎ., ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మని, జపాన్, సౌత్ కొరియా, న్యూజిలాండ్ లలోని విశ్వ విద్యాలయాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎ ప్రొఫెషనల్ కోర్సులలో విద్య అభ్యసించాలనుకునే షెడ్యూల్డ్ కులముల విద్యార్థులు ఆన్‌లైన్‌లో www.telangana. epass.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఆగస్టు 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు జిల్లాకు చెందిన షెడ్యూల్డ్ కులము వారై ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం సంవత్సర ఆదాయం 5 లక్షల రూపాయలకు మించి ఉండరాదని, పి.జి. చదవడానికి గ్రాడ్యుయేషన్లో 60 శాతం కంటే ఎక్కువ మార్కులు పొందిఉండాలని, టి.ఓ.ఈ.ఎఫ్.ఎల్./ ఐ.ఈ.ఎల్.టి.ఎస్./ జి.ఆర్.ఈ./జి.ఎం.ఎ.టి. ఎక్కువ శాతం అర్హత కలిగి ఉండాలని, పాస్పోర్ట్, వీసా కలిగి ఉండాలని, విదేశీ విశ్వ విద్యాలయము నుండి అడ్మిషన్ పొంది ఉండాలని, ఒక కుటుంబం నుండి ఒక్కరు మాత్రమే అర్హులని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# అలరించిన ఉట్టి పండగ

**కుభీర్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

కుభీర్ మండలంలోని పార్డీ (బి) గ్రామంలో గురువారం నిర్వహించిన ఉట్టి పండగ అలరించింది. రాజ రాజేశ్వర ఆలయంలో వారంరోజులు సాగిన సప్తహ కార్యక్రమం ముగిసింది. సప్తాహం ముగింపు రోజున ఉట్టి పండుగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. అభిషేకము, పూజ, హారతి అనంతరం దిండి ప్రారంభమైంది. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.





# శివకేశవుల ఆరాధనకు పుణ్యప్రదాయిని

**శివకేశవుల ఆరాధనకు పుణ్యప్రదాయని శ్రావణమాసం. ఈ మాసంలో నిర్వహించే పూజా ఫలితం అధికంగా ఉంటుందని శాస్త్రం చెబుతోంది. శివకేశవులకు భక్తులు శ్రావణమాసంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. శ్రావణమాసం మొదటిరోజు నుంచి అమావాస్య వరకు ప్రతీరోజు ఉపవాస దీక్షను పాటిస్తూ నియమంతో గడుపుతారు. చాతుర్మాస వ్రతంలో ఉన్న భక్తులు శ్రావణమాసాన్ని పరమపవిత్రంగా భావిస్తారు. ఈ మాసంలో సోమవారం శివారాధనకు అత్యంత ప్రాముఖ్యతను ఇస్తారు. మంగళవారం మంగళప్రదాయని అయిన గౌరీదేవతను ఆరాధిస్తారు. పది కాలాల పాటు పసుపుకుంకుమలతో చల్లగా చూడుమని అమ్మవారిని కొలుస్తారు. శుక్రవారం ఇంట మహాలక్ష్మి సుస్థిరంగా ఉండాలని మహాలక్ష్మిని పూజిస్తారు. శనివారం ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని వేడుకుంటూ ఆంజనేయస్వామిని, వెంకటేశ్వరస్వామిని కొలుస్తారు. నెలరోజుల పాటు అమ్మవారు, శివకేశవ ఆలయాల్లో విశేష పూజలు కొనసాగుతాయి.**

**ముథోల్, జూలై 24 (ప్రభాత సమాచారం)**
శ్రావణమాసం పవిత్రమైనది. ఈ నెలలో ఎన్నో మంచి రోజులు, విశిష్ట పండుగలు రానున్నాయి. సనాతన ధర్మంలో (హిందూ) చాంద్రమానం ప్రకారం మనకున్న పన్నెండు మాసాల్లో ఐదోది, ఎంతో పవిత్రత కలిగినది శ్రావణమాసం. ఈ మాసంలో పౌర్ణమి నాడు చంద్రుడు శ్రావణ నక్షత్రంలో సంచరించడంతో ఈ మాసానికి శ్రావణమాసం అని పేరు ఏర్పడింది. ఈ శ్రావణమాసంలోనే వర్ష రుతువు ప్రారంభమవుతుంది. త్రిమూర్తుల్లో స్థితికారుడు దుష్టశిక్షకుడు, శిష్టరక్షకుడు శ్రీమహావిష్ణువుకు, ఆయన దేవేరి(భార్య) శ్రీమహాలక్ష్మికి అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణమాసం. వివిధ రకాల పూజలు, వ్రతాలు ఆచరించడంతో విశేష ఫలితాలు ప్రసాదించే దివ్యమైన మాసం శ్రావణం. శ్రీమహావిష్ణువు జన్మనక్షత్రం కూడా శ్రావణ నక్షత్రం కావడం, అలాంటి శ్రావణ నక్షత్రం పేరుతో ఏర్పడిన శ్రావణమాసం మహావిష్ణువు పూజకు ఎంతో ఉత్కృష్టమైన మాసం. ఈ మాసంలో చేసే దైవ కార్యాలకు ఎంతో శక్తి ఉంటుంది. చేసిన వారికి సైతం ముక్తి లభిస్తుందంటారు. శ్రావణమాసంలోని దక్షిణాయనంలో వచ్చే విశిష్టమైన మాసాల్లో శ్రావణమాసం ఒకటి. ఈ మాసం శివపూజకు కూడా విశిష్టమైనది. శివ, కేశవ భేదం లేకుండా పూజించడానికి శ్రావణమాసం విశేషమైనది. ఈ మాసంలో చేసే ఏచిన్న దైవ కార్యమైనా కొన్నివేల రెట్ల శుభ ఫలితాన్నిస్తుంది.



- శ్రావణం.. శుభకరం ■ శివకేశవులకు ప్రీతికరం
- నేటి నుంచి శ్రావణమాసం ప్రారంభం
- నెలంతా ఉపవాస దీక్షలు, వ్రతాలు, నోములు

**మంగళగౌరీ వ్రతం..**
శ్రావణ మాసంలో అన్ని మంగళవారాల్లో చేసే వ్రతమే మంగళగౌరీ వ్రతం. దీనిని శ్రావణ మంగళవార వ్రతం అని, మంగళగౌరీ నోము అని వివిధ రకాలుగా పిలుస్తుంటారు. ఈ వ్రతాన్ని గురించి నారదుడు సావిత్రికి, శ్రీకృష్ణుడు ద్రౌపదికి తెలిపినట్లు పురాణాలు వెల్లడిస్తున్నాయి. ఈ వ్రతాన్ని కొత్తగా పెళ్లయిన వారు ఆచరించాలి. వివాహమైన తర్వాత వచ్చే శ్రావణంలో ఈ వ్రతాన్ని చేయడం ప్రారంభించాలి. శ్రావణ మాసంలో వచ్చే అన్ని మంగళవారాల్లో ఈ వ్రతం క్రమం తప్పకుండా చేయాలి. ఐదేండ్ల పాటు మంగళగౌరీ వ్రతాన్ని ఆచరించి ఉద్వాపన చేయాలి. దీంతో వారు నిండు సుమంగళిగా ఉండడమే కాకుండా కుటుంబంలో సుఖశాంతులు,అష్ట ఐశ్వర్యాలు చేకూరుతాయి.



**వరలక్ష్మీ వ్రతం..**
శ్రావణమాసంలో పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం ఈ వ్రతం ఆచరించాలి. ఒకవేళ అప్పుడు వీలుకాకుంటే శ్రావణమాసంలో మరొక శుక్రవారమైనా దీనిని ఆచరించవచ్చు. పూజ మండపంలో నిండు కలశాన్ని ఏర్పాటు చేసుకొని దానికి వరలక్ష్మీదేవి ముఖప్రతిమను అలంకరించి పూజ చేయాలి. తర్వాత తొమ్మిది ముడులతో తోరణాన్ని తయారు చేసి, పూజచేసిన అనంతరం ఈ కింది శ్లోకాన్ని పఠించాలి.
“శ్లోకం : బధ్నామి దక్షిణే హస్తే నవసూత్రం శుభప్రదం పుత్ర పౌత్రాభివృద్ధించ దేహిమే రమే ” ..అని పఠిస్తూ తోరణాన్ని చేతికి కట్టుకోవాలి. మంత్రాలు శ్రవణం చేస్తూ ముత్తయిదువులకు వాయినాలు ఇచ్చి ఆశీర్వాదాలు తీసుకోవాలి. ఈ వ్రతం స్వయంగా శివుడు పార్వతీదేవికి సూచించి సౌభాగ్యం, మంగళ్య బలాన్ని వివరించినట్లు ప్రసిద్ధి.

**శ్రావణ మాసం.. విశిష్టత సమాహారం..**
శుక్లపక్ష ద్వాదశి, దామోదర ద్వాదశి అని ఈ మాసంలో రెండు శుభ దినాలున్నాయి. శుక్లపక్ష ఏకాదశి నాడు ఉపవాసం ఉండి మహావిష్ణువును పూజిస్తే మోక్షం లభిస్తుందంటారు. శ్రావణమాసం వర్ష రుతువులో వస్తుంది. ఆరోగ్యం కోసం ఈ మాసంలో మహిళలు కాళ్లకు పసుపు పెట్టుకోవాలని ఇంటి ముందు గడపకు పసుపు, కుంకుమలతో అలంకరించాలని, ఇంట్లో తులసికోట ముందు ఉదయం, సాయంత్రం దీపారాధన



చేయాలని, ఉపవాస దీక్ష పాటించాలని పెద్దలు చెబుతారు.
శ్రావణం.. శుభకరం

**ప్రతిరోజూ ప్రత్యేకమే..**
శ్రావణమాసంలో వచ్చే ప్రతిరోజుకు ఎంతో విశిష్టత ఉంది. ఈ మాసాంతం శ్రావణ నక్షత్రం ఉండటమే దీనికి కారణమని పండితులు చెబుతారు. సోమవారం ఈ మాసంలో వచ్చే సోమవారానికి ఎంతో ప్రాశస్త్యం ఉంది. ముక్తి ప్రదాత ముక్కంటి ఈశ్వరునికి ప్రీతికరమైన రోజు, శివానుగ్రహం కోసం బిల్వపత్ర పూజలు, రుద్రాభిషేకాలు, పంచామృత పూజలు, శివకల్యాణం ఆచరిస్తే దోషాలు తొలుగుతాయని భక్తుల విశ్వాసం.

**మంగళవారం**
ఆభయం ఇచ్చే ఆంజనేయస్వామి, సకల విఘ్నాలు తొలిగించి తొలి పూజలందుకునే వినాయకుడు, సంతాన భాగ్యాన్ని కలిగించే సుబ్రహ్మణ్యస్వామి మంగళవారం నాడే జన్మించినట్లు పురాణాలు చెబుతున్నాయి. శ్రావణ మంగళగౌరీ వ్రతాన్ని ఆచరిస్తే మహిళలకు ఆఖండ సౌభాగ్యం, కుటుంబ సౌఖ్యం తదితర శుభాలు కలుగుతాయని నమ్మకం

**బుధవారం**
బుద్ధికి కారకుడు బృహస్పతి, బృహస్పతికి ఇష్టమైన వారం బుధవారం, ఆత్మవిశ్వానికి ప్రతీకైన ఈ రోజున అయ్యప్పస్వామి ఆరాధన సకల జన్మనక్షత్ర దోషాలను తొలిగిస్తుందని ప్రజలు నమ్ముతారు.

**గురువారం**
గురు అనుగ్రహం కోసం అజ్ఞానాన్ని తొలిగించే జ్ఞాననేత్రాలు ప్రసాదించే దక్షిణామూర్తి, షిర్డీ సాయిబాబా, గురు రాఘవేంద్ర స్వాములకు ఇష్టమైన వారం. ఈ రోజున అన్నదానం, గోమాతకు దాణా సమర్పిస్తే గురు అనుగ్రహం కలుగుతుంది.



**శుక్రవారం**
శ్రావణమాసంలో వచ్చే ప్రతి శుక్రవారానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. వ్యాపారంలో నష్టం, భార్యాభర్తల కలహాలు, దారిద్ర్యం తొలిగిపోవడానికి వరలక్ష్మీవ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరిస్తే లక్ష్మీకటాక్షం కలుగుతుందని భక్తుల విశ్వాసం.

**శనివారం**
కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామికి శ్రావణ శనివారం ఇష్టమైన రోజు, తులసీదళాలు, ఆవునెయ్యి దీపాలతో స్వామిని పూజిస్తే సకల శనిదోషాలు తొలుగుతాయని విశ్వాసం.

**ఆదివారం**
ఆరోగ్య ప్రదాత సూర్య భగవానుడు. శ్రావణ మాసంలో వచ్చే ఆదివారం సూర్యునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తే ఆరోగ్య భాగ్యం కలుగుతుందని భక్తులు ప్రగాఢ నమ్మకం. మహాలక్ష్మికి ప్రీతికరమైన మాసం శ్రావణం. వర్షాలు, పంటలు, పండుగలకు ప్రతీకగా నిలుస్తోంది ఈ మాసం. విష్ణుమూర్తి జన్మనక్షత్రమైన శ్రావణ పేరుతో ప్రారంభమైన ఈ మాసంలో వచ్చే ప్రతి మంగళ, శుక్రవారాలను మహిళలు ఇష్టంగా భావిస్తారు. ఈ రోజుల్లో ఉదయాన్నే తలస్నానం చేసి అమ్మవారిని పూజించడం సంప్రదాయం. ఈ మాసంలోనే ఉపవాస దీక్షలు చేస్తారు. శ్రావణ మాసమంతా పండుగలే ఉంటాయి. మొదటగా సర్ప, రాహు దోషాలు పోవాలని వేడుకుంటూ నాగులచవితి, నాగుల పంచమి నిర్వహిస్తారు. సౌభాగ్యాలు, సిరిసంపదలు కలగాలని శుక్రవారం వరలక్ష్మీవ్రతం, సౌభాగ్యం కోసం మంగళవారం మంగళగౌరీ వ్రతం ఆచరిస్తారు. రాఖీ పౌర్ణమి, కృష్ణాష్టమి, పాడిపంటలు, పశు సంపదలు బాగుండాలని పొలాల అమావాస్య తదితర పండుగలను ఈ మాసంలో జరుపుకొంటారు.

## శ్రావణమాసం ఎంతో శ్రేష్ఠం..

శ్రావణ మాసంలో చేసే పూజా కార్యక్రమాలు ఎంతో శ్రేష్ఠమైనవి. ఈ మాసంలో వచ్చే పండుగలు, ప్రత్యేక రోజులకు పురాణాల్లో గొప్ప విశిష్టత ఉంది. మహా విష్ణువు, శివుడికి అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణమాసం. ప్రతి ఒక్కరూ ఈ మాసంలో ఆచరించే నోములు, పూజలకు విశేష ప్రాముఖ్యత ఉంటుంది. భక్తి శ్రద్ధలు,నియమ నిష్టలతో ఆచరించే పూజలతో భగవంతుడి కృపకు పాత్రులవుతారు.

**-పుణ్యవర్ధన్, పురోహితులు**

# అర్హులందరికీ రేషన్ కార్డులు

- లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ
- రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు వస్తాయి..







**ఉట్నూర్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేష న్‌కార్డు మంజూరు అవుతుందని ఖానాపూర్ ఎమ్మెలే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఉట్నూర్‌లో ఏర్పాటు గురువారం ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త రేషన్‌కార్డులను కలెక్టర్ రాజర్షి షాతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని గత ప్రభుత్వంలో రేషన్‌కార్డులు మంజూరు చేయడంతో చాలా జాప్యం జరిగిందని కానీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కొక్కటిగా ప్రతీ పథకం పేదల సంక్షేమం కోసం అమలు చేస్తామన్నారు. ఈకార్డుతో ఒక్కొక్కరికి నెలకు 6కిలోల సన్న బియ్యం అందజేస్తామని లబ్ధిదారులు తీసుకోవాలన్నారు. ప్రతీ సంక్షేమ పథకం నేరుగా అందు తుందని ఎక్కడా ఒక్క పైసా చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా గురువారం ఉట్నూర్‌లో ఏర్పాటు చేసిన ఆహార భద్రత, కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటల్, కలెక్టర్ రాజర్షి షా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి రేషన్ కార్డులు పంపిణీ, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ 10 సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల కల ఈ రోజు నెరవేరిందని, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వీటన్నిటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉట్నూర్‌లో కొత్తగా సుమారు మూడు వేల రేషన్ కార్డులలో 2081రేషన్ కార్డులు వచ్చాయని తెలిపారు. రేషన్ కార్డులు రానివారు ఇప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రభుత్వం వెంటనే వారి దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులను మంజూరు చేస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేస్తున్నదని సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి పథకం అందించి ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించి, మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నదని అన్నారు. రేషన్ కార్డులలో పేర్లు నమోదు కాని వారు నమోదు చేయించుకోవాలని, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఎవరైనా చనిపోయిన లేదా రేషన్ కార్డులలో పేర్లు తప్పుగా నమోదై ఉంటే స్వచ్ఛందంగా వారి పేర్లు తీసివేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, డీసీసీబీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, సివిల్ సప్లై అధికారి వాజిద్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జీవో నెం.49 రద్దుపై సద్దుమణగని రాజకీయం

- కాంగ్రెస్ నాయకుల ఆరోపణలపై స్పందించిన ఎమ్మెల్యే
- చిత్తశుద్ధి ఉంటే జీవో అంశంపై స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్దామా
- ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు సవాల్

**కాగజ్‌నగర్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

మాజీ ఎంపీ సోయం బాబురావు, ఎమ్మెల్సీ దండే విఠల్, డీసీసీ అధ్యక్షులు విశ్వప్రసాద్ రావు భారతీయ జనతా పార్టీపై తన పైన చేసిన ఆరోపణలపై సిర్పూర్ డా.పాల్వాయి హరీష్ బాబు స్పందించారు. గెజిట్ నోటిఫికేషన్‌ను కేంద్రం అడ్డుకోవాలని మాజీ ఎంపీ సోయం బాబురావు పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. గెజిట్ నోటిఫికేషన్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తే దాన్ని కేంద్రం ఎలా అడ్డుకుంటుందని ప్రశ్నించారు. పూర్తి సమాచారం లేకుండా మాట్లాడితే ఉన్న గౌరవం కూడా పోగొట్టుకుం టారని హితవు పలికారు. జీవో నెం.49 అమలైతే నేను రాజీనామా చేస్తానని ఎమ్మెల్సీ వెడ్మ బొజ్జు, దండే విఠల్ పేర్కొనడం వారి డొల్లతనాన్ని



బయటపెడుతుందని తెలిపారు. నిజంగా జీవో నెం.49పై చిత్తశుద్ధి ఉంటే ఇదే అంశంపై స్థానిక సంస్థల ఎన్నికల్లో రెఫరెండం పెడదామని, ప్రజలు ఈ జీవో నెం.49ని ఆమోదిస్తున్నారా లేదా అనే విషయం తేటతెల్లం అవుతుందన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# పెండింగ్ పనులపై కేంద్ర మంత్రులకు వినతి

**ఆదిలాబాద్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

కేంద్ర పెట్రోలియం సహజవాయువు విభా గం మంత్రి హారదీప్ సింగ్, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌లను ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ కలిశారు. గురువారం ఢిల్లీలో ముందుగా కేంద్ర మంత్రి హారదీప్ సింగ్‌ను కలిసి ఇంటింటికి సహజవాయువు గ్యాస్‌పైపులైన్ ఏర్పాటు, ద్విచక్ర వాహనాలలోనూ సహజవాయు, విద్యుత్ ఛార్జింగ్ పాయింట్లు నెల కొల్పాలని కోరారు. అనంతరం మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి ఆదిలాబాద్ టూ ఆర్మూర్ రైల్ మార్గానికి సర్వే పూర్తి చేయించి నిధులు విడుదల చేయాలన్నారు. అదే విధంగా పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలని విన్నవించారు. ఆయా సమస్యలపై మంత్రు లు సానుకూలంగా స్పందించారని ఎంపీ, ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. వారివెంట రాష్ట్ర నాయకులు ముస్తాపూర్ అశోక్ ఉన్నారు.





# ఉగ్రరూపం దాల్చిన ఖండాల జలపాతం

## పర్యాటకులకు నో ఎం

## బారికేడ్లు ఏర్పాటు చేసిన ఫారెస్ట్ సిబ్బంది

**ఆదిలాబాద్, జూలై 24 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ రూరల్ మండలంలోని ఖండాల జలపాతం వద్దకు పర్యాటకులను అనుమతించడం లేదు. జలపాతం వద్ద ప్రమాదాలు జరగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా ఫారెస్ట్ అధికారి తెలిపారు. భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగి జలపాతానికి భారీగా వరద వస్తోంది. వాటర్‌ఫాల్ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో గురువారం పటణంలోని భూక్తాపూర్ కాలనీకి చెందిన మనోహర్ సింగ్ అనే యువకుడు గల్లంతైన విషయం విధితమే. దీంతో అధికారులు అలర్టయ్యారు. సందర్శనను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. రహదారిపై బారికేడ్లు ఏర్పాటు చేసి వస్తున్న వారిని వస్తున్నట్టే వెనక్కి పంపిస్తున్నారు. వాతావరణం అనుకూలించిన తర్వాత మళ్లీ అనుమతిస్తామని తెలిపారు.

# కార్మికశాఖ అధికారులపై హైకోర్టు ఆగ్రహం

**కాసిపేట, జూలై 24 (ప్రభాత సమాచారం)**

మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంటు కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణపై హైకోర్టు కార్మిక శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం, హైకోర్టు ఆదేశాల మేరకు గురువారం కార్మిక శాఖ అధికారులు హాజరై ఆగస్టు 14న ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పడంతో షెడ్యూల్‌తో హాజరు కావాలని చెబితే మళ్లీ ఎన్నికల తేదీ అంటూ నాటకాలు ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ నెల 28న ఎన్నికల షెడ్యూల్‌తో హాజరు కావాలని లేనిపక్షంలో ప్రిన్సిపల్ సెక్రెటరీకి సమన్లు జారీ చేస్తామని హెచ్చరించినట్లు సమాచారం.